

కాంగ్రెస్‌లోకి చేరిన అనంతరం రాహుల్‌గాంధీని కలిసిన తుమ్మల నాగేశ్వరరావు, చిత్రంలో భట్టి, రేవంత్‌రెడ్డి




# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

ఆదివారం | 17 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 11


# కాంగ్రెస్ గూటికి తుమ్మల





## బిఆర్ఎస్‌కు రాజీనామా
## జిల్లాలో అనుచరుల సంబరాలు

**ఖమ్మం, సెప్టెంబర్ 16(మనం బ్యూరో) :** ఎట్టకేలకు కాంగ్రెస్ గూటికి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేరారు. ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే కాంగ్రెస్ కండువాను తుమ్మలకు కప్పి పార్టీలోకి స్వాగతించారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క, కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో తుమ్మల చేరారు. అనంతరం కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీని, రాహుల్‌గాంధీని, ప్రియాంక గాంధీని తుమ్మల మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్‌లోకి తుమ్మల చేరడంతో ఆయన అనుచరులు సంబరాలు జరుపుకున్నారు. తుమ్మల చేరికతో కాంగ్రెస్‌లో జోష్ కనిపిస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తుమ్మల అనుచరులు ఒడడం కాంగ్రెస్‌కు కలిసి రానుంది.




# వేప విత్తనాలతో సీడ్ గణపతి ప్రతిమల పంపిణికి శ్రీకారం

### ఆధ్యాత్మికతకు ప్రకృతి, పర్యావరణ రక్షణను జోడించి పండుగను చేసుకుందాం

### పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో మట్టి వినాయక మండపం లకు ఉచిత పోలీస్ పెర్మిషన్, విద్యుత్ బిల్లు రూ.4 లక్షల చెక్కును విద్యుత్ ఎస్ఈకి అందజేసిన మంత్రి పువ్వాడ..

**ఖమ్మం, సెప్టెంబర్ 16(మనం న్యూస్) :** సకల విఘ్నాలను తొలగిస్తూ, అన్ని ఆపదల నుంచి రక్షించాలని పూజించే గణపతిని విత్తన(అంకుర గణపతి) రూపంలో పూజలు చేయడం శుభ పరిణామమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో రూపొందించిన విత్తన గణపతి ప్రతిమలను మంత్రి పువ్వాడ స్వయంగా పాల్గొని పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్ కాలుష్యమని, దీని నుంచి మనల్ని మనం రక్షించుకోవటంతో పాటు సమాజాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ నేపథ్యంలో వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి వినాయకుడు ని ప్రతిష్టించాలని, అందులో వినూత్న కార్యక్రమంలో భాగంగా ఆధ్యాత్మికతకు ప్రకృతి, పర్యావరణ రక్షణను జోడించటమే ఈ విత్తన గణపతి ముఖ్య ఉద్దేశమని అన్నారు. వినాయక విగ్రహాలను వినియోగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ చాలా ప్రమాదకరమని, అందులో వినియోగించే రంగులు మానవ దేహానికి, పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని పేర్కొన్నారు. ప్రజలను మట్టి వినాయకుడి

2లో..

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి
# విగ్రహాలను పూజించాలి
### – కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 16 (మనంప్రతినిధి)** పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ప్రజలకు సూచించారు. శనివారం ఐడిఓసి కార్యాలయపు మిని సమావేశపు హాలులో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలు ఏర్పాటుపై తయారు చేసిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలు నిమజ్జనం వల్ల నీటిలో బ్రతికే ప్రాణులకు హాని కలుగుతుందని, తద్వారా జీవరాసుల మనుగడకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని, అందువల్ల మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు చెప్పారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని భక్తులు మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత ని చెప్పారం. వినాయక చవితి పండుగను, నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని చెప్పారు. అనంతరం కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ రవీందర్ జిల్లా కలెక్టర్ కు మట్టి వినాయక ప్రతిమను అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డిఆర్వో రవీంద్ర నాథ్, దేవస్థానం ఈ ఓ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## నామ ముత్తయ్య ట్రస్ట్ ఔదార్యం

### ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ



**ఖమ్మం, సెప్టెంబర్ 16(మనం న్యూస్):** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఖాకీ చొక్కాలు పంపిణీ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తోంది. అన్ని యూనియన్లకు చెందిన ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున హాజరై, ఖాకీ చొక్కాలు అందుకుంటూ , ఎంపీ నామ నాగేశ్వరరావు సేవా నిరతిని ప్రశంచిస్తూ మద్దతుగా నిలుస్తున్నారు. రాబోయే కాలంలో మరింత అండగా ఉండి, నామ ను మంచి మెజార్టీతో గెలిపించుకుంటామని అంటున్నారు. ఈ నేపద్యంలో తాజాగా కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల, రఘునాథ బంజర గ్రామాల ఆటో యూనియన్ సభ్యులకు , గ్రామ పంచాయతీ సిబ్బందికి నామ ముత్తయ్య ట్రస్ట్ నేతృత్వంలో శనివారం ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్లమందల ప్రసాద్ , పార్టీ నాయకులు వల్లపనేని భాస్కరరావు, పైళ్ళ రాధాకృష్ణ, వల్లపునేని మధు, రామారావు,పొట్రు నవీన్,గద్దె భాస్కరరావు,వల్లపునేనీ శ్రీనివాసరావు ఆటో యూనియన్ అధ్యక్షులు పెరుమళ్ళ అశోక్, ఇనుపనూరు అంజారావు, మొలుగుమాటి సత్యం, పోతురాజు నాగరాజు, వెంకటకృష్ణ,కొత్తపల్లి శ్రీను, పర్సా వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## 1969 తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి

### వారి న్యాయబద్ధమైన డిమాండ్ ను పరిష్కరించాలి



**ఖమ్మం, సెప్టెంబర్ 16(మనం న్యూస్) :** 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మూలగుండ్ల శ్రీహరి పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వారికి గుర్తింపు కార్డులు, ఆరోగ్య నిమిత్తం కావాల్సిన హెల్త్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, పెన్షన్, బస్సు, రైలు పాస్‌లు, 69 ఉద్యమకారులుగా గుర్తింపు వున్నవారికి 2 ఎమ్మెల్సీ , ఒక ఎంపీ సీటు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం నుండి రావల్సిన సంక్షేమ పథకాలు , రాయితులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌర అధ్యక్షులు కుతంబాక శ్రీనివాసరావు , సెక్రటరీ సంగం వీరభద్రం , ఎండి ముజఫర్దీన్ , పసుపులేటి కృష్ణ , ఎన్ రమేష్ బాబు , పొదిలి వెంకటేశ్వర్లు , ఎం అప్పారావు , భవాని సింగ్ , రమి రెడ్డి , సిహెచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

## మానవతావాది ఎంపీ నామ

### 62 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ఖమ్మం,సెప్టెంబర్ 16(మనం న్యూస్) :** ఎవరికి ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి, పరిష్కరించే సత్తా ఉన్న గొప్ప మానవతావాది నామ నాగేశ్వరరావు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 62 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.24.82 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ ఛైర్మన్ బీడీకే రత్నం, పార్టీ సీనియర్ నాయకులు మీగడ శ్రీనివాసరావు, వైరా,కొణిజర్ల మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, చిరంజీవి, పార్టీ కొణిజర్ల మండల కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు లాల్ మహ్మద్, పార్టీ సీనియర్ నాయకులు దొడ్డపనేని రామారావు, గోపవరం సొసైటీ అధ్యక్షులు చెరుకుమల్లి రవి, ఎదునూరి శ్రీను, సర్పంచుల సంఘం మండల నాయకులు చల్లా మోహన్రావు, పార్టీ కొణిజర్ల మండల నాయకులు డేరంగుల బ్రహ్మం, సింగరేణి, తిరుమలాయపాలెం మండల నాయకులు బత్తుల శ్రీనివాసరావు, జానీబాబు, ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి కనకమేడల సత్యనారాయణ, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, గొడ్డేటి మాధవరావు, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేశ్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, చాపలమడుగు బెన్నీ, ఈసం మురారి ( వైరా ), మధిర ,వైరా నియోజకవర్గాల సోషల్ మీడియా ఇన్చార్జీలు తాళ్లూరి హరీశ్, సింగవరపు నరేశ్, వివిధ మండలాల నుంచి లబ్ధిదారులు పాల్గొన్నారు

## 19న సీఎం సమక్షంలో బిఆర్ఎస్‌లో కోనేరు చేరిక

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 16 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరావు తనయుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) సిఎం కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ముహూర్తం ఖరారైంది. బిజెపి కి రాజీనామా చేసిన అనంతరం తెలంగాణ సీఎం కేసీఆర్ ను కలిసిన సంగతి పాఠకులకు విదితమే. ఈ నేపథ్యంలో ఈనెల 19న కొత్తగూడెం జిల్లా నుండి సుమారు మూడు వేల మంది కార్యకర్తలతో, ర్యాలీగా వెళ్లి హైదరాబాదులో సీఎం కెసిఆర్ సమక్షంలో బి ఆర్ ఎస్ తీర్థం పుచ్చుకోనున్నారు. శనివారం కొత్తగూడెం లోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోనేరు సత్యనారాయణ మాట్లాడారు. తాను బిజెపి పార్టీని వదిలి బీఆర్ఎస్ పార్టీలో చేరడం పట్ల తన అభిమానులు, తన తండ్రి అభిమానులు, బిజెపి కార్యకర్తలు, బిజెపి అనుబంధ సంఘమైన ట్రేడ్ యూనియన్ బి ఎం ఎస్ నాయకులు కార్యకర్తలు అనుకూలంగా ఉన్నారని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో పనిచేసి కొత్తగూడెం ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు పార్టీలో బేశరతుగా చేరబోతున్నట్లు కోనేరు సత్యనారాయణ తెలిపారు. ఆనాటి తెలుగుదేశం పార్టీలో తన తండ్రి కోనేరు నాగేశ్వరరావు మంత్రిగా, ప్రస్తుత తెలంగాణ సీఎం కేసీఆర్ కూడా సహచర మంత్రులుగా కలిసి పని చేశారని, మంచి మిత్రులుగా ఉన్నారని, తనను కూడా కేసీఆర్ ఓ కుటుంబ సభ్యునిగా ఆదరిస్తారని నమ్మకంతో తాను పార్టీలో చేరబోతున్నట్లు కోనేరు చిన్ని తెలిపారు. తన కుటుంబంతో ఎక్కువగా ముస్లింలు క్రిస్టియన్లు సన్నిహితంగా ఉండేవారని కానీ బిజెపిలో ఉన్నంతకాలం వారు తనతో కలివిడిగా ఉండలేకపోయారని తెలిపారు.

**కాంగ్రెస్ పై విమర్శలు ...**



కాంగ్రెస్ పార్టీ నాయకులు పైకి కలిసి ఉన్నట్లు డ్రామాలు చేస్తూ అధికారంలోకి రావటానికి పాచికలు వేస్తున్నారని కోనేరు సత్యనారాయణ విమర్శించారు. మాజీ మంత్రి సీనియర్ రాజకీయ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరడం పై కోనేరు సత్యనారాయణ స్పందిస్తూ, కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగా పుట్టిన పార్టీలో పుట్టి రాజకీయంగా ఎన్నో అందలాలు ఎక్కి, ఎన్నో పదవులు అనుభవించి, తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడం విడ్డూరంగా ఉందన్నారు. తుమ్మల విషయంలో కెసిఆర్ చేసిన అన్యాయంఏమిటో అర్థం కావడం లేదన్నారు. జిల్లాలో ఉన్న ఐదు నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ ను గెలిపించేందుకు శాయశక్తుల ప్రయత్నిస్తానని కోనేరు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ సెంట్రల్ కమిటీ సెక్రటరీ మల్లెంపాటి ప్రభాకర్, బిఎంఎస్ కొత్తగూడెం ఏరియా కుమారస్వామి, యాకుబుద్దీన్, బూర్గల రవిగౌడ్, మైనేని బాబురావు, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు కోనేరు నాగేశ్వరరావు, సుద్దాల శంకర్, బుద్దా వెంకటకృష్ణారావు, చుంచుపల్లి మండల ప్రధాన కార్యదర్శి సునిత, శోభ, కోనేరు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ బస్సు యాత్ర ను విజవంతం చేయాలి



**చర్ల, సెప్టెంబర్ 16 (మనం న్యూస్ ):** భారతీయ జనతా పార్టీ చర్ల మండలం కమిటీ మండల అధ్యక్షులు నక్కా కన్నారావు ఆధ్వర్యంలో స్టానిక పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి మాట్లాడుతూ ఈ నెల చివరి వారంలో రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గాల వారీగా జరిగే బస్సు యాత్ర భద్రాచలంలో ప్రారంభం కానుందని తెలిపారు. భద్రాచలంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయడానికి, పలు అంశాలపై కార్యకర్తలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ బిట్రగుంట క్రాంతి కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు సంతపూరి సురేశ్,మండల ప్రధాన కార్యదర్శి ఆలెం సమ్మయ్య,యడవల్లి శేషగిరి సాలెం లోకనాథం ,సీనియర్ నాయకులు ముత్తారం రత్తయ్య చంద్రశేఖర్ పూనమ్ చంద్రకళ వీరమ్మ జానకమ్మ శ్యామల సమ్మక్క కొమరం వెంకటేశ్వర్లుసంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వేప విత్తనాలతో సీడ్ గణపతి ప్రతిమల పంపిణీకి శ్రీకారం

**(మొదటి పేజీ తరువాయి)** వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే గడచిన ఐదేళ్ల నుండి సొంత ఖర్చులతో వినాయక చవితికి ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ లకు విత్తన గణపతిని (సీడ్ గణేష్) ప్రతిమలను పంపిణి చేయాలని నిర్ణయించామని, శనివారం విత్తన గణపతిని పంపిణి ప్రారంభించామని అన్నారు. పర్యావరణ హితంకై స్వచ్ఛమైన మట్టిలో వేప విత్తనాన్ని కలిపి గణపతిని తయారు చేసి పంపిణీ చేయటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రోజువారీ పూజలు అందుకునే ఈ గణేశునిలోని విత్తనం ఐదు నుంచి ఏడు రోజుల్లో మొలకెత్తుతుందని, మరో వారంలో పూర్తిస్థాయి మొక్కగా మారుతుందన్నారు. ఇంట్లోనే విగ్రహ నిమజ్జనం తర్వాత ఈ వేప మొక్కను అందరూ తమ ఆవరణల్లో నాటుకోవచ్చుని, పర్యావరణ మార్పులు, కాలుష్యం ను పారదోలేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్ చేపట్టిన హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటి వాటిని పెంచటమే మార్గమని మంత్రి అన్నారు. మట్టి విగ్రహాలననే ప్రోత్సహించాలని, వచ్చే ఏడాది నుండి మాత్రం కచ్చితంగా మట్టి వినాయకుడినే ప్రతిష్టించాలని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినియోగం సమూలంగా రూపుమాపాలని విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే నిమజ్జన చేసే కల్వోడ్డు బతుకమ్మ ఘాట్ వద్ద వచ్చే ఏడాది మున్నేరు రివర్ ఫ్రంట్ గా మారిపోతుందని, అక్కడ ప్రజల ఆహ్లాదం కోసం సుదరరీకరణ చేస్తున్నామని, అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.690 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. ప్రజల అవసరాల కోసం మున్నేరు పై మూడు చెక్ డ్యాం లు నిర్మించనున్నామని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకుడు విగ్రహాలు అక్కడ నిమజ్జనం చేస్తే తాగునీరు కలుషితం అవుతుందన్నారు. ఇప్పటి వరకు ఏ విఘ్నాలు లేకుండా మనం విజయవంతంగా అభివృద్ధి చేసుకుంటున్నామని, ఒక పని పూర్తి కాకముందే మరొక అభివృద్ధి పనులకు నిధులు వస్తున్నాయని, అదంత గణనాథుడు మన పై చల్లటి దీవెనలు, ఆశీర్వాదాలు ఉండటం వల్లే అన్నారు.

**పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో మట్టి వినాయక మండపం లకు ఉచిత పోలీస్ పెర్మిషన్, విద్యుత్ బిల్ పంపిణి..**

స్తంబాద్రి ఉత్సవ సమితి అధ్వర్యంలో మట్టి వినాయకుడి విగ్రహాలను ప్రతిష్టించే మండపం లకు పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో ఉచితంగా పోలీస్ పెర్మిషన్, విద్యుత్ ఛార్జీలు అందిస్తున్నమని అన్నారు. అందుకు గాను పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో రూ.4 లక్షల విలువైన చెక్కును విద్యుత్ ఎస్ఈ సురేందర్ కి అందజేశారు. స్తంబాద్రి ఉత్సవ సమితి అధ్వర్యంలో ప్రతిష్టించే మట్టి విగ్రహాల మండపాలు విద్యుత్ , పోలీస్ పర్మిషన్ లు తనే స్వయంగా చెల్లిస్తున్న తరుణంలో వాళ్ళను ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌జెసి కృష్ణ, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ లు కమర్తపు మురళీ, కొత్తపల్లి నీరజ, దండా జ్యోతి రెడ్డి, కురాకుల వలరాజ్, ఆఖిల టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మ రాజేశ్వర్ రావు, బత్తుల మురళీ, స్తంబాద్రి ఉత్సవ సమితి నిర్వాహకులు గెంటాల విద్యా సాగర్, కన్నం ప్రసన్న కృష్ణా, ములగుండ్ల శ్రీహరి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, సాయి, కొల్లు పద్మ, ఆకుల మూర్తి, షకీన, విద్యుత్ ఏడీఈ రమేష్ తదితరులు ఉన్నారు.

# ఒత్తిడికి ఎక్కడా తలొగ్గ లేదు

## మాజీ ఎంపీపి అత్తునూరు రంగారెడ్డి



**కల్లూరు సెప్టెంబర్ 14( మనం న్యూస్ ):** ప్రతి మనిషి జీవితంలో కష్టనష్టాలు,సుఖ సంతోషాలు సహజం. మనిషికి సమస్యలనేవి వచ్చినప్పుడు ధైర్యంగా నిలబడిన వాడే చరిత్రలో నిలిచిపోతారు. పప్పుడైతే సమస్యలకు తల వంచుతామొ మిగతా జీవితం మొత్తం రాజీపడి జీవించాల్సిందే. రాజీ పడని జీవితం ఆ వ్యక్తిని మహోన్నత స్థాయికి తీసుకెవెళ్లడమే కాకుండా ప్రజల్లో ఒక గొప్ప వ్యక్తిగా నిలబెడుతుంది. 76 ఏండ్లు దాటినా సమస్యలకు తలవంచని రాజీలేని జీవితమును గడిపిన మహోన్నతమైన వ్యక్తి అత్తునూరు రంగారెడ్డి. మండలంలోని గోకవరం గ్రామపంచాయతీ ఎర్రబంజర గ్రామానికి చెందిన అత్తునూరు తో మనం మాట్లాడిన సందర్భంలో వెల్లడించిన కొన్ని అంశాలు.....

**సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర కలిగిన మీరు కుటుంబ నేపథ్యం ఏమిటి?**

వాస్తవానికి మా తండ్రి వెంకటరెడ్డి నా చిన్నతనంలోనే 5 సంవత్సరాల వయసులోనే చనిపోయాడు. మా అమ్మ కోటమ్మ, మేనత్త బైరెడ్డి మంగమ్మ సంరక్షణలో పెరిగాను. సమాజంలో జరుగుతున్న సమస్యలు స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ఆలోచించేవాడిని.ఆ పరిస్థితుల ప్రభావమే రాజకీయాల వైపు అడుగులు వేసేలా చేసింది.

**మీ విద్యాభ్యాసం ఎలా కొనసాగింది?**

మా గ్రామంలో 1నుండి 3వ తరగతి వరకు ప్రైవేట్ పాఠశాలలో చదివాను.ఆ తర్వాత అర్హత పరీక్ష ద్వారా డైరెక్ట్ గా ఆరో తరగతిలో కల్లూరు ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేయడం జరిగింది. డిగ్రీ హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో డిగ్రీ పూర్తి చేశాను.పిజి జాయిన్ తర్వాత ఇంటి వద్ద అమ్మ ఆరోగ్యం, కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో చదువును మధ్యలోనే ఆపేశాను.

**మీరు డిగ్రీ చదివే సమయంలో తెలంగాణ ఉద్యమం ఉధృతంగా ఉంది కదా.... ఆ సందర్భంలో ఉద్యమ ప్రభావం ఏమైనా ఉందా?**

డిగ్రీలో జాయిన్ అయ్యింది 1967. మొదటి సంవత్సరం పూర్తి అయ్యింది. తెలంగాణ తొలి ఉద్యమం మొదలైంది 1968. తెలంగాణ ఉద్యమం ముందుగా విద్యార్థుల పైనే పడింది. ఉస్మానియా యూనివర్సిటీలో తెలంగాణ ఉద్యమం తీవ్రస్థాయిలో ఉంది. అది తట్టుకోలేని అప్పటి



ప్రభుత్వం ఎప్పుడైతే విద్యార్థులు ఉద్యమం తీవ్రతరం చేస్తున్నారో వెంటనే యూనివర్సిటీలను మూసివేసి విద్యార్థులందరినీ పంపించారు. ఆ సమయంలో ఉద్యమంలో కీలకంగానే పనిచేశాను. ఇంటికి వచ్చిన తర్వాత ఉద్యమం ప్రతి గ్రామంలోకి స్వరాష్ట్ర ఉద్యమాన్ని పంపించాము. విద్యార్థుల ఉద్యమం కాస్త ప్రజల ఉద్యమంగా మారింది.ఆ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తెలంగాణ ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు మర్రి చెన్నారెడ్డి తో కల్లూరు బ్లాక్ నందు పదివేల మందితో బహిరంగ సభ నిర్వహించాము.

**బహిరంగ సభ ద్వారా జరిగిన పరిణామాలేంటి?**

బహిరంగ సభ ద్వారా గ్రామాల్లోకి ప్రజల హృదయాల్లోకి తెలంగాణ ఉద్యమాన్ని తీసుకెళ్లడం జరిగింది. కానీ ఉద్యమాన్ని అణచివేసే ప్రయత్నంలో క్రియాశీలకంగా పనిచేసిన నాయకులను అరెస్టు చేసి జైల్లో పెట్టారు. అర్ధరాత్రి పోలీస్ బలగాలతో ఇంటికి వచ్చి నన్ను అరెస్టు చేసి కల్లూరు పోలీస్ స్టేషన్ లో ఉంచారు. అక్కడనుండి మధిర సబ్ జైలు కు తరలించి న్యాయమూర్తి లేకపోవడంతో ఖమ్మం సబ్ జైల్ లో 23 రోజులపాటు రిమాండ్ తో జైల్లో ఉన్నాను.

**తెలంగాణ ఉద్యమంలో మీతో కలిసి పని చేసిన వారు ఉన్నారా?**

చాలామంది ఉన్నారు. ప్రతి గ్రామం నుండి నాయకత్వం వహించిన ఉద్యమ నాయకులు ఉన్నారు. నాతో దగ్గరగా కోట యాకోబు ఖాన్, ధర్మపురి రామానుజం, ఖమ్మంపాటి వెంకటరత్నం, గొల్లమందల ప్రేమానందం, కోట రాములు ఇంకా మరి కొంతమంది నాతో పాటు ఉన్నారు.

**ఉద్యమానికి ఆర్థిక వనరులు ఏలా సమకూర్చుకోగలిగారు**

ఉద్యమంలో పాల్గొనడం వల్ల మాపై కేసులు పెట్టారు. ఖమ్మం కోర్టుకు వెళ్లడానికి ఒక్కొక్కరికి 2.50 పైసలు ఖర్చు అయ్యేది. అప్పుడే కొత్తగా పావలా, అర్ధరూపాయి, రూపాయి నాణేలు అమల్లోకి వచ్చాయి. వాటిని దాచుకోని సుమారు 1200 రూపాయలు నిల్వ చేసి వాటితో వాయిదాలకు వెళ్లేవాళ్ళం.

**తెలంగాణ ఉద్యమం అనంతరం రాజకీయంగా ప్రస్థానం ఎలా మొదలైంది?**

సంజీవగాంధీ నాయకత్వంలో కల్లూరు బ్లాకు యూత్ కాంగ్రెస్ నాయకులుగా పనిచేసా, మారుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా తెలుగుదేశం పార్టీలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది. అప్పటినుండి ఇప్పటి వరకు తుమ్మలతోనే సన్నిహితంగా ఉంటున్న.

**తెలుగుదేశం పార్టీలో చేరిన తరువాత క్రియాశీలకమైన పదవులు ఏమైనా చేపట్టారా?**

1982లో పార్టీలో చేరినప్పటి నుండి తుమ్మల సహకారంతో జిల్లా రాజకీయాలలో క్రియాశీలకం గా ఉన్న, ప్రతిపక్ష ఒత్తుడులను ఎదుర్కొంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుండేవాడిని. 2002 లో మండల పరిషత్ అధ్యక్షులుగా ఎన్నిక కాబడ్డాను. మండలములో ఆదర్శవంతమైన పరిపాలన అందించడంతో వరుసగా మూడుసార్లు ఉత్తమ మండల అధ్యక్షులుగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రము అందుకోవడం జరిగింది.

**మీ పరిపాలనలో స్థిరస్థాయిగా నిలిచిన పనులు ఏమైనా ఉన్నాయా?**

కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో శీలం సిద్ధా రెడ్డి నీటిపారుదల శాఖ మాత్యులుగా ఉన్న సందర్భంలో పులిగుండాల ప్రాజెక్టును సర్వే చేసి 35 సంవత్సరాలు గడిచిన ఎటువంటి అభివృద్ధి నోచుకోకపోవడంతో రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఉద్దేశంతో పులిగుండాల ప్రాజెక్ట్ ను తుమ్మల దృష్టికి తీసుకెళ్లటం జరిగింది. రిజర్వ్ ఫారెస్ట్ లో ఉన్న పులిగుండాలను ప్రాజెక్టుగా రూపుదిద్దుకోవటానికి తుమ్మల సహకారం ఎంతో ఉంది. కప్పల బంధం క్రాస్ వాల్ , పంగిడి ప్రాజెక్టు కట్టించడం జరిగింది.

**రాజకీయంగా ఒత్తిడికి లోనైన సంఘటనలు ఏమైన ఉన్నాయా?**

మండల పరిషత్ అధ్యక్షునిగా కొనసాగుతున్న తరుణంలో మండలంలో పలు సమస్యలపై తీర్మానములు చేసినప్పుడు వాటిని అడ్డుకొని రాజకీయంగా, ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులకు గురైన సంఘటనలు ఉన్నాయి. సాధారణంగా ఎవరైనా అవిశ్వాస తీర్మానం పెట్టుకుంటారు. కానీ నా నిజాయితీని నిరూపించుకోవడం కోసం విశ్వాస తీర్మానం ఏర్పాటు చేశాను. నా పనితనానికి, నిజాయితీకి ఇదే నిదర్శనం. అయిన రాజకీయ ఒత్తుడులు పెరగడంతో కల్లూరు ప్రధాన రహదారి అంబేద్కర్ సెంటర్ నందు అధికారంలో ఉండి కూడా నిరాహార దీక్ష చేశాను. ప్రజా సమస్యలను, తీర్మానాలను జిల్లా కలెక్టర్ సహకారంతో పరిష్కరించడం జరిగింది.

**రాజకీయం అంటే ఆస్తులు కూడబెట్టుకోవడం అనే నానుడు ఉంది కదా..! మీరేమైనా సంపాదించారా?**

నిజం చెప్పాలంటే నిజాయితీతో పనిచేసిన ఏ రాజకీయ నాయకులు ఆస్తులు కూడపెట్టుకున్న సంఘటనలు ఎక్కడా లేవు. నిస్వార్థ రాజకీయం చేసి ఉన్న ఆస్తులు అమ్ముకొని అంతిమ దశలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్న ఎందరో నాయకులు ఉన్నారు.నాకు వారసత్వంగా 35 ఎకరాలు వచ్చింది. తర్వాత అన్నదమ్ముల వాటా, స్నేహితులు వద్ద 50 ఎకరాలు కొనడం జరిగింది. అందులో కొంతభాగము నా కుమార్తెలకు ఇచ్చాను. మిగతా భూమి మాత్రం రాజకీయంగా పోగొట్టుకున్నదే. ప్రస్తుతం నా వద్ద కేవలం 5 ఎకరాలు మాగాణి మాత్రమే ఉన్నది. దానితో మా జీవనం సాగిస్తున్నాను.

**నేటి యువతకు మీరిచ్చే సందేశం ఏంటి?**

నిస్వార్థముతో ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో నాయకులుగా రావాలి.నిజాయితీ గల రాజకీయ నాయకులు ప్రజలకు సేవ చేయాలనే తపన ఉండాలి. అంతే తప్ప రాజకీయంగా ఉండకూడదనేది నా ఉద్దేశం



## ఏన్కూరులో స్వచ్ఛతా హీ సేవా ర్యాలీ

**ఏన్కూరు, సెప్టెంబర్ 16(మనం న్యూస్):** ఏన్కూరులో స్వచ్ఛతా హీ సేవా ర్యాలీ, మానవహారం కార్యక్రమాలు జరిగాయి. గ్రామాల్లో చెత్త చెదరాన్ని తొలగిద్దాం, పరిశుభ్రమైన స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుదాం అంటూ నినాదాలు చేశారు. స్వచ్ఛభారత్ మిషన్(గ్రామీణ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన సెంటర్ లో మానవహారం చేసి, ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని అధికారులు కోరారు. ఏన్కూరులో ప్రధాన రోడ్డును శుభ్రం చేశారు. ఎండిఓ వేణుమాధవ్, సర్పంచ్ చిర్రా రుక్మిణి, ఏపీఓ సూరయ్య, ఐసిడిఎస్ సూపర్ వైజర్ వెంకటమ్మ, పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాస్, ఐకెపి, గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సాయం

**కారేపల్లి, సెప్టెంబర్ 16, (మనం న్యూస్):** కారేపల్లి గ్రామంలోని భరత్ నగర్ కాలనీకి చెందిన మందా సుధాకర్ కుటుంబానికి వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్‌లాల్ ఆదేశాలతో బిఆర్ఎస్ నాయకులు శనివారం ఆర్థిక సాయం చేశారు. ఇటీవల అనారోగ్యం మృతి చెందిన మంద సుధాకర్ చిత్రపటానికి టిఆర్ఎస్ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు 5000 ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జెడ్పిటిసి జగన్ నాయక్, షేక్ గౌసుద్దీన్, ఉప సర్పంచ్ మణికొండ నాగేశ్వరరావు, చెవుల చందు, సిహెచ్ వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు గంగరబోయిన సత్యం, తోగర్ రమేష్, బొందల నాగమణి, గుగులోత్ శివ, అజ్మీర్ నరేష్, కొడదల కృష్ణ, మైపా పీరయ్య, సోమందల నాగరాజు, అబ్దుల్లా, సద్దాం, సోమందుల రాములు, సోమందుల వెంకటేశ్వర్లు, చెవుల భద్రయ్య పాల్గొన్నారు.

## మట్టి గణపతే మహాగణపతి

### హార్వెస్ట్ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులచే గణపతి విగ్రహాలు తయారీ



**ఖమ్మం, సెప్టెంబర్ 16(మనం న్యూస్) :** వినాయకచవితిని పురస్కరించుకని హార్వెస్ట్ ప్రైమరీ పాఠశాలలో శనివారం మట్టి వి గ్రహాల తయారీని విద్యార్థులతో ఉపాధ్యాయులు చేయించారు. వివిధ రకాల భంగిమలతో నల్లరేగటి మట్టిని సేకించి చూడచక్కని రూపాయలను విద్యార్థులు తయారు చేశారు. ఈ సందర్భంగా హార్వెస్ట్ విద్యాసంస్థల కరెస్పాండెంట్ రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్.పార్వతిరెడ్డి మాట్లాడుతూ ఏ పని నైనా నేర్చుకోవడానికి అనువైన వయసు, ఓపిక, తగినంత సమయం ఉండేది విద్యార్థి దశలోనే అన్నారు. చదువుతో పాటు తరగతి గది బయట ఎన్నో కొత్త విషయాలను విద్యార్థులకు పరిచయం చేయాలనే ఆలోచనతో వారి సృజనాత్మకతకు పదును పెట్టేలా కళాత్మక దృష్టి కోణాన్ని ఆవిష్కరించేలా మట్టితో బొమ్మలు తయారీని ప్రోత్సహించామని తెలిపారు. ఈ వేడుకల్లో ప్రైమరీ పాఠశాల హెచ్ఎం అరుణదీప్తి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 16 (మనం న్యూస్) :** మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో తిరుమలాయపాలెం మండల కేంద్రంలో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన అభిమానులు అనుచరులు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం జై సోనియా జై తుమ్మల జై రాహుల్ జై రేవంత్ రెడ్డి నినాదాలతో మార్మోగాయి ఈ సందర్భంగా బెల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల తో పాటు సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని దీనికి ప్రతి కార్యకర్త శక్తివంతుల్లేకుండా సైనికుల పనిచేసే మోడీ ప్రభుత్వాన్ని కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు న్యాయవాది రామ సహాయం అరవింద్ రెడ్డి మద్దినేని మధుసూదన్ జల్లేపల్లి ఎంపీటీసీ బానోత్ బాలు నాయక్ జోగులపాడు సర్పంచ్ నల్లబెల్లి లింగయ్య సుబ్లేడు పోలే పొంగు సంజీవయ్య మాజీ సర్పంచ్ భూక్య వీరన్న విక్రం రెడ్డి మోర విజయపాల్ రెడ్డి చీమ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు అరెస్ట్ చేయడం అ ప్రజాస్వామికం

### టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మండేపూడి శ్రీనివాస్ రావు

**కారేపల్లి, సెప్టెంబర్16 (మనం న్యూస్):** తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టడం ప్రజాస్వామికమని ఖమ్మం జిల్లా తెలుగుదేశం అధికార ప్రతినిధి మండేపూడి శ్రీనివాసరావు అన్నారు. శనివారం సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ లో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ చేస్తున్న కక్షపూరిత రాజకీయాలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు వంటిదన్నారు. అహర్నిశలు ప్రజా సంక్షేమం కోసం పనిచేసి, నిత్యం ప్రజా సమస్యలపై స్పందించే చంద్రబాబుపై వైసీపీ నేతలు దిగజారుడు రాజకీయాలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ఇప్పటికైనా జగన్ తన పద్ధతి మార్చుకోకపోతే రాబోయే ఎన్నికలలో ప్రజలే ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్తారని హెచ్చరించారు. గంటకు పైగా చేసిన ఈ రాస్తారోకో సందర్భంగా రెండు వైపులా ట్రాఫిక్ భారీగా స్తంభించిపోయింది.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పోలూరి రామారావు, వేములూరి కోటాచారి, కాసాని లక్ష్మీనారాయణ, ఎండి యాకూబ్ అలి, ధూదిపాళ్ల భాస్కరరావు, బోడ మంకీలాల్, అలెం వెంకటేశ్వర్లు, గంగరబోయిన శ్రీనివాసరావు, బొగ్గారపు ముఖర్జీ, మల్లెంపాటి శ్రీనివాసరావు, వడ్డే అనంతయ్య, గుజ్జర్లపూడి రాకేష్, చెరుకూరి రామారావు, సాయిని సైదయ్య, దుద్దుకూరు వెంకటేశ్వర్లు, కొత్త తిరుపతయ్య, ఆవుల అంజయ్య, ముప్పారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## సెప్టెంబర్ 17న తెలంగాణ విద్రోహ దినంగా జరపండి



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 16 (మనం న్యూస్) :** సెప్టెంబర్ 17న తెలంగాణ విద్రోహ దినంగా జరుపుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘంఖమ్మం జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు అన్నారు. 1948 సెప్టెంబర్ 17 హైదరాబాద్ రాష్ట్ర ప్రజలు ఆర్థిక రాజకీయ సామాజిక దాడులకు గురైన రోజు అని, ప్రజలు సాధించిన విజయాలను హరించిన రోజు అని, వేల మంది ప్రాణాలు కోల్పోయిన రోజు అందుకే అది ప్రజలకు విద్రోదినం అని అన్నారు.

## సైదులు భౌతికయానికి నివాళులర్పించిన తమ్మినేని



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 16 (మనం న్యూస్) :** మండల పరిధిలోని హైదర్ సాయి పేట గ్రామానికి చెందిన సిపిఎం శాఖ సభ్యుడు జంపాల సైదులు భౌతిక కాయానికి రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సైదులు లేని లోటు పార్టీకి తీరనిదని అన్నారు. కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, జిల్లా నాయకులు ఎస్ డి బసీరుద్దీన్, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, మండల కమిటీ సభ్యులు దాసరి మహేందర్, నాగాటి సురేష్, పుసులూరి వీరభద్రం, మట్ట కృష్ణారావు, మందడి ఆనందరావు, వెంకన్న, మట్ట సుధాకర్, దళితుల వెంకన్న, ఎస్కే ఇమామ్, దాసరి భద్రయ్య, ఎస్.కె పాషా, బాలు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 విద్రోహ దినంగా జరపండి

### న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 16 (మనం న్యూస్) :** 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు విమోచనమో, విలీనమో కాదని ముమ్మాటికి విద్రోహమేనని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ అన్నారు. తిప్పారెడ్డిగూడెం గ్రామంలో శనివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం కమ్యూనిస్టుల చేతుల్లోకి పోతుందనే భయంతో నిజాం నవాబు నాటి నెహ్రూ పటేల్ సైన్యం వద్ద మోకరిల్లి లోపాయికార ఒప్పందం చేసుకొని 1948 సెప్టెంబర్ 17న ఆపరేషన్ పోలో 'పోలీస్ చర్య' పేరుతో వేలాది మంది బలగాలను, పటేల్ సైన్యాన్ని, మిలటరీ బలగాలను తెలంగాణలో మోహరించి తెలంగాణ ప్రాంతంలో ప్రజలపై, మహిళలపై దాడులు చేసి వికృతంగా చంపడమే కాకుండా పైశాచికంగా మహిళలపై అత్యాచారాలు జరిపి వేలాది మందిని చంపిన దుర్ఘటన సెప్టెంబర్ 17 అని అన్నారు. ఇలాంటి సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలు విద్రోహ దినంగా చీకటి రోజుగా పాటించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ పార్టీ పాలేరు డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి, అచ్చ ఉప్పాలయ్య,పోలేపొంగు నాగయ్య, పేరా వెంకటేశ్వర్లు, బ్రహ్మాచారి, ఆడెపు నగేష్ తదితరులు పాల్గొన్నారు

## విజయ భేరీ సభ తో రాష్ట్రంలో పెను మార్పులు

**కారేపల్లి, సెప్టెంబర్ 16, (మనం న్యూస్):** కాంగ్రెస్ అగ్ర నేతలు హాజరుకానున్న విజయభేరీ సభతో రాష్ట్ర రాజకీయాలలో పెను మార్పులు జరగబోతున్నాయని సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ అన్నారు. శనివారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడి ఆధ్వర్యంలో కారేపల్లిలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ లోని తుక్కుగూడలో సోనియాగాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించే భారీ బహిరంగ సభకు కార్య కర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలన్నారు. రాష్ట్రంలో పరిపాలన కెసిఆర్ కుటుంబానికే పరిమితమైందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వం తగిన బుద్ధి చెప్పి ప్రచారం చేయక పాలన అందించే కాంగ్రెస్కు అధికారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల ఉపాధ్యక్షులు బండారి రాములు యాదవ్, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, సురేందర్ మనియార్, మాజీ సర్పంచ్ ధారావత్ భద్రు నాయక్, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, మండల మహిళా అధ్యక్షురాలు ఈసాల ఛాయాదేవి, మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేదరి వీర ప్రతాప్(టోనీ), ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్, టౌన్ ప్రెసిడెంట్ పోలగాని ప్రసాద్, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, మైనారిటీ సెల్ తాజుద్దీన్, వైరా కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు ధారావత్ వినోద్, నాయకులు గుగులోత్ భీముడు, గుగులోత్ నాగవేణి, వెంకన్న, కిలారి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.





## ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**మధిర, సెప్టెంబర్ 16(మనం న్యూస్):** టిఎస్ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శని వారం మధిర డిపో నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ కార్యాలయం వద్ద జరిగిన వేడుకలలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జె. పద్మావతి జెండా ఆవిష్కరించారు.డిపో కార్యదర్శి వెంకన్న మాట్లాడుతూ'ఆర్టీసీలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆవిర్భావ కు ముందు, వెనుక పరిస్థితులు, ఐక్య ఉద్యమాల ఆవశ్యకతను వివరించారు. ప్రభుత్వం లో విలీనం చేయడం కంటే ముందు ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, సురేష్, వెంకట లక్ష్మి,.లక్ష్మి, కిషోర్ కుమార్, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, సుందర్ రావు, నాగులమీరా నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 16(మనం న్యూస్) :** ఆదివారం ఉదయం 9 గం నుండి మధ్యాహ్నం 1:00 వరకు గుర్రాలపాడు పంచాయతీ, ఎదులపురం పంచాయతీ పరిధిలోని కోదాడ క్రాస్ ఫీడర్ పరిధి లోని విద్యుత్ లైన్లకు మరమ్మతులు చేపడుతున్న సందర్భంగా సరఫరా నిలిపివేయనున్నారు. వినియోగదారుల గమనించి సహకరించాలని ఏఇ కోరారు.

## మట్టితో చేసిన వినాయకుని పూజిద్దాం... ప్రకృతిని పరిరక్షిద్దాం




**మధిర, సెప్టెంబర్ 15(మనంన్యూస్) :** జీవి అకాడమీ (మిలీనియం టాలెంట్ హై స్కూల్లో) విద్యార్థులచే మట్టి వినాయకుని విగ్రహాలు తయారు చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేయబడిన వినాయక విగ్రహాలు పెట్టుకోవాలని తద్వారా పర్యావరణాన్ని కాపాడిన వారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వ్రత కల్పన పుస్తకాలు పంపిణీ



**మధిర, సెప్టెంబర్ 16(మనం న్యూస్):** మధిర పట్టణ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం జరిగే వినాయక చవితి సందర్భంగా శనివారం పట్టణ ప్రజలకు వినాయక చవితి వ్రత కల్పన పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వినాయక చవితిని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్ల పోతుల ప్రసాద్,మరియు సేవ సమితి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలి

## – ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు – కొత్తగూడెంలో భారీ ర్యాలీ

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 16 (మనం ప్రతినిధి):** వచ్చే పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో కొత్తగూడెంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ ఆదేశానుసారం కొత్తగూడెం పట్టణంలో ఎమ్మెల్యే వనమా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం బి.సి. రిజర్వేషన్ – మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. బిజెపి – కాంగ్రెస్ కూటమి ఓటు రాజకీయాలకు పాల్పడుతుందని, ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క తీరుగా బిజెపి – కాంగ్రెస్ పార్టీలు వ్యవహరిస్తూ పాలన చేయడం విడ్డూరమని వనమా విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాదించి, ముఖమంత్రిగా సిఎం కేసిఆర్ హాట్రిక్ సాదించడం ఖాయమని వనమా తెలిపారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కోత్వాల శ్రీనివాస రావు, గ్రంధాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపిపి లు భదవత్ శాంతి, భూక్యా సోనా, భూక్యా విజయలక్ష్మి, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మాడే హనుమంత రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఉర్దూ ఘర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, నాయకులు కాసుల వెంకట్, ఎం.ఎ రజాక్, మండల అధ్యక్షులు కోటి వెంకటేశ్వర్లు, పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాజు గౌడ్, కౌన్సిలర్లు, ఎంపిటిసి లు, సర్పంచులు, డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, టిబిజికేఎస్ ఉపాధ్యక్షులు ఎండి రజాక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాళ్ళు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# రాజకీయ జన్మనిచ్చింది పాలేరు – పునర్జన్మనిచ్చింది సత్తుపల్లి

## ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

## సీతారామ ప్రాజెక్ట్ కర్త కర్మ క్రియ కేసీఆరే.. –బుగ్గపాడులో ఘన స్వాగతం

**సత్తుపల్లి సెప్టెంబర్ 16(మనం న్యూస్) :** ఉమ్మడి ఖమ్మం జిల్లా వరప్రదాయని సీతారామ ప్రాజెక్ట్ భూనిర్వాసితులకు నష్టపరిహారం రూ.13.35 కోట్లు తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన సందర్భంగా సత్తుపల్లి మండలంలోని బుగ్గపాడు, రుద్రాక్ష పల్లి గ్రామాలకు చెందిన 118 మంది రైతులకు నష్టపరిహారం అందుకున్నారు. మొత్తము 138.22 ఎకరాలకు గాను 13,35,66,492 నగదు రైతుల ఖాతాలో జమయ్యాయి. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రోద్బలముతో రైతుల ఆశించిన మేరకు పరిహారం అందిన సందర్భంగా బుగ్గపాడు గ్రామంలోని రైతు సోదరులు బైక్ ర్యాలీలతో ఎమ్మెల్యే సండ్ర కి ఘన స్వాగతం పలికి కనకదుర్గమ్మ దేవాలయంలో సండ్ర ని సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ వరప్రదాయని సీతారామ ప్రాజెక్ట్ కర్త, కర్మ, క్రియ ముఖ్యమంత్రి కేసీఆర్ నేనని ఈ ప్రాజెక్టు త్వరతగతిగా పూర్తిచేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని లక్షల ఎకరాలకు నీళ్ళు అందిచ్చే బాధ్యత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని తెలిపారు. తనకు రాజకీయ జన్మనిచ్చినది పాలేరు అయిన పునర్జన్మనిచ్చినది సత్తుపల్లేనని, అనునిత్యం మీతోనే ఉంటానని అన్నారు. ఈ ప్రాజెక్ట్ లో పెండింగ్ వ్ మిగిలిన వున్న యాతాలకుంటా గ్రామానికి చెందిన భూ నిర్వాసితులకు కూడ రావలసిన సుమారు15 కోట్ల రూపాయలను కూడ రైతన్నల ఖాతాలలో జమ చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక,మండలంలోని ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# చంద్రబాబు అభిమానుల నిరసన

**మధిర, సెప్టెంబర్ 16(మనం న్యూస్) :** చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ మల్లాది వాసు, బిక్కి కృష్ణ ప్రసాద్, కరివేద సుధాకర్, మల్లాది హనుమంతరావు, చేకూరి శేఖర్ బాబు ఆధ్వర్యంలో అభిమానుల భారీ ర్యాలీ ర్యాలీ నిర్వహించారు. 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎటువంటి అవినీతి మరకలేని చంద్రబాబు నాయుడుని అబాసుపాలు చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలో భాగంగా అరెస్ట్ చేసి జైలుకు పంపారంటూ నియోజకవర్గ స్థాయిలో భారీ ర్యాలీని నిర్వహించారు. మధిర శాంతి థియేటర్ వద్ద నుండి నల్ల బ్యాడ్జీలు, నల్ల జెండాలతో భారీ ర్యాలీగా బయలుదేరిన చంద్రబాబు నాయుడు అభిమానులు రైల్వే ఫ్లైఓవర్ మీదగా మెయిన్ రోడ్డు నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీని నిర్వహించి అంబేద్కర్ సెంటర్లో ఈ సందర్భంగా ఉపన్యాసించారు. జగన్ రెడ్డి పతనం ప్రారంభమైందని గుర్రం రామారావు అన్నారు. ప్రజాస్వామ్ అనేది ఆంధ్రప్రదేశ్లో లేదు అని రావూరి శ్రీనివాసరావు అన్నారు, తెలుగు రాష్ట్రాల్లో చంద్రబాబు నాయుడు అభిమానులు చేస్తున్న నిరసనలకైనా జగన్ రెడ్డి కు కనువిప్పు కలిగి విడుదల చేయాలని రావూరి శ్రీను అన్నారు. వెంటనే చంద్రబాబును విడుదల చేయాలని పల్లెపోతుల వెంకటేశ్వరరావు అన్నారు. చేకూరి శేఖర్ బాబు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ఉన్న తెలుగుజాతి మొత్తం రోడ్డు మీదకు వచ్చి నిరసన వ్యక్తం చేస్తున్నారంటే చంద్రబాబు నాయుడు ఎంత గొప్ప నాయకుడో తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ ఎన్టీఆర్ చంద్రబాబు నాయుడు అభిమానులు, బి.వి.ఆర్, కరివేద వెంకటేశ్వరరావు, చింతకాని జడ్పిటిసి తిరుపతి కిషోర్, సామినేని సురేష్, చావా వేణు, పాల్గొన్నారు.



# పాలేరులో తుమ్మల గెలుపు నల్లేరు మీద నడకే

## రాష్ట్రంలో మొదటి కాంగ్రెస్ గెలుపు పాలేరులోనే..

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 16 (మనం న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో ఉత్తమ సేవలందించి ఎంతో పేరు సంబంధించిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కాంగ్రెస్ పార్టీలో చేరటం అభినందనదాయకమని జల్లేపల్లి ఎంపీటీసీ బానోత్ బాలు నాయక్ అన్నారు. కరువు పీడిత ప్రాంతమైన తిరుమాయపాలెం కి మండలాన్ని సాగునీరు అందించి సశ్యామలం చేసిన తుమ్మల నాగేశ్వరావు కి పాలేరు టికెట్ ఇవ్వకపోవడం శోచనీయం సొంత పార్టీ వారే 2018లో వెన్నుపోటు పొడిచి ఆయనను ఓడించిన వారిని అక్కున చేర్చుకొని బిఆర్ఎస్ అధిష్టానం తుమ్మల నాగేశ్వరావుకు పాలేరు టికెట్ ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో ఇబ్బందులు పడ్డ తిరుమలాయపాలెం మండలం స్వరాష్ట్ర సాధించుకున్న తర్వాత తుమ్మల నాగేశ్వర రావు ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండల ప్రజలకు సాగునీరు అందించిన ఘనత తుమ్మల నాగేశ్వరరావు దక్కుతుందని ఆయన అన్నారు. సుదీర్ఘ రాజకీయం అనుభవం ఉన్న వ్యక్తి తుమ్మలని ఆయన ముందుచూపుతో పాలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని అలాంటి వ్యక్తిని కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం ఓడించి రాక్షస ఆనందం పొందారని అలాంటి వారికి బుద్ధి చెప్పేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరి పాలేరు ప్రజలకు ఉత్తమ సేవలతో పాటు సీతారాం ప్రాజెక్టుతో గోదావరి జలాలను పాలేరు ప్రజల కాలు కడిగేందుకు అవకాశం కల్పించి ఆయన దీవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వర్గీలు సానుభూతిపరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జడ్పీ చైర్మన్

**మధిర, సెప్టెంబర్ 16(మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మున్సిపల్ చైర్మన్ మొండితోక లత తో కలిసి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు శంకుస్థాపన చేశారు. దీనిలోని భాగంగా 18వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం మిషన్ భగీరథ ట్యాప్ ను ప్రారంభించారు.19వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి, నూతనంగా మంజూరైన గిరిజన భవనానికి శంకుస్థాపన చేశారు. 20వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పారిశుధ్యం పై అవగాహనా సదస్సు

**సత్తుపల్లి సెప్టెంబర్ 16(మనం న్యూస్) :** సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయము నందు మున్సిపల్ చెర్మన్ కూసంపూడి మహేష్ , కమిషనర్ అధ్యక్షతన కార్యాలయ అన్ని విభాగాల అధికారులు 23 వార్డు ఆఫీసర్లతో సమావేశము నిర్వహించారు. ఈ సమావేశము నందు పట్టణంలో పారిశుధ్య నీటి సరఫరా విభాగాల యందు గల సమస్యలపై చర్చించి వాటిని అధిగమించడానికి తగు సూచనలు సలహాలు తీసుకున్నారు. అందులో భాగంగా వర్షాకాలంలో వాతావరణంలో చోటు చేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులు, విష జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. పట్టణంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండుటకు ఇంటిటికి దోమల మందు స్ప్రే చేయడం, మురుగు కాలవల యందు బ్లీచింగ్ పౌడర్ చల్లుటకు తగు చర్యలు తీసుకొనవాలసిందిగా అధికారులను ఆదేశించినారు. పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టుటలో భాగంగా వార్డులు యందు సంబంధిత కౌన్సిలర్లు, వార్డు కమిటీ సభ్యుల సమన్వయంతో పరిశీలన జరిపి చేపట్టవలసిన పనులు జాబితా తయారుచేయవలసిందిగా వార్డు ఆఫీసర్లను ఆదేశించినారు. ఈ సమావేశము నందు మున్సిపల్ కమిషనర్ కె. సుజాత, ఏ.ఈ వి సురేష్, వార్డు ఆఫీసర్లు , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పిఆర్‌సిని నియమించి ఐ ఆర్ ను వెంటనే ప్రకటించాలి

## టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరిలాల్ నాయక్

## టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు

**ఆళ్ళపల్లి, సెప్టెంబరు 16 (మనం న్యూస్)ః** మండల పరిధిలోని అనంతోగు బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయుల సమస్యలపై ఏర్పాటు చేసిన సమావేశం లో తెలంగాణ పోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టి పి టి ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి గూగులోత్ హరిలాల్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన కాలంలో పిఆర్సి ని సకాలంలో ఇవ్వకపోవడం వల్ల ఉపాధ్యాయ ఉద్యోగులు 22 నెలల గా లక్షల రూపాయల పిఆర్సి బతాయిలు నష్టపోవాల్సి వచ్చిందని ఈసారి అలా ఆలస్యం చేయకుండా సకాలంలో పిఆర్సి నియమించి వెంటనే మధ్యాంతర మృతిని ప్రకటించి ఉపాధ్యాయ ఉద్యోగులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న ఫైనల్ పేమెంట్స్ జిపిఎఫ్ పార్ట్ ఫైనల్స్ జిపిఎఫ్ లోన్లు మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులని వ్యక్తిగత కాదాలో జాయిన్ అయ్యేటట్లుగా చూడాలని పెండింగ్లో ఉన్న మూడు డియాలను వెంటనే మంజూరు చేసి ప్రతి నెల ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలని, ఐటీడీఏ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూలు వెంటనే విడుదల చేయాలని కన్వర్ట్ పాఠశాలలకు పోస్టులు మంజూరు చేయాలని ఐటిడిఏ పాఠశాలలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖలోని ఉపాధ్యాయులకు ఉద్యోగులకు కామన్ సర్వీస్ రూల్స్ రూపొందించి డిడిఓ ఏటిడిఓ గ్రేడ్ వన్ హెచ్ డబ్ల్యు ఓ



ప్రమోషన్లు ఇవ్వాలని ఏజెన్సీ ఏరియాలోని అన్ని పాఠశాలల్లో జీవో నెంబర్ మూడు ప్రకారం నియామకాలు పదోన్నతులు చేపట్టాలని సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ మరింతరించాలని ప్రతి గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు చూడాలని కొంతమందికి వారి విల్లింగ్ తో సంబంధం లేకుండా వందలాది కిలోమీటర్లు దూరంలోని పాఠశాలలో డిప్యూటేషన్ వేసినందున వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి ఆకులను పరిశీలించి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు జిల్లా కార్యదర్శి బి. బాలు మండల ప్రధాన కార్యదర్శి చాట్ల శ్రీనివాసరావు ,ప్రధానోపాధ్యాయులు, బావ్ సింగ్, బాను చందర్, స్వాతి, లక్ష్మి బాయి, హైమవతి, భద్రమ్మ, నాగ మణి, రాధ బాయి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి నవరాత్రులను సమర్థంగా ఎదుర్కోవాలి

**భద్రాచలం, సెప్టెంబర్ 16( మనం న్యూస్)ః** ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత అధికారులు వారికి అప్పగించిన పనులను బాధ్యతగా నిర్వహించాలని భద్రాచలం ఆర్డీవో మంగిలాల్ అన్నారు. శనివారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలుపై తీసుకోవలసిన కార్యాచరణ పై సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై తీసుకోవలసిన జాగ్రత్తలపై రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, అగ్నిమాపక, విద్యుత్ ,ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేయాలన్నారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పనిసరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు పై విద్యుత్ అధికారులు మండపాల్లో 24 గంటలు ఆడిట్ నిర్వహించాలని, విద్యుత్ తీగల తగలకుండా ఎత్తు తక్కువగా ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని అన్నారు. భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర



స్వామి కొలువై ఉన్నందున మన జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి నిమజ్జనానికి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. నిమజ్జన ప్రదేశాలకు వెళ్లే రోడ్డు మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతిని పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి, ఈవో ఎస్ ఎస్ ఆర్ డి మధుసూదన్ ,డి ఈ ఇరిగేషన్ శ్రీనివాస్ ,ఐటీసీ చంగల్ రావు, హాస్పటల్ సూపర్డెంట్ రామకృష్ణ, గ్రామపంచాయతీ ఈవో వెంకటేశ్వర్లు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

## టిడిపి పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి కొండబాల కరుణాకర్

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 16 (మనం న్యూస్)ః** ప్రపంచ పటంలో తెలుగు రాష్ట్రాల్ని సువర్ణ అక్షరాలతో లెక్కించిన ప్రపంచ మేధావి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడిగా పనిచేసిన నారా చంద్రబాబు నాయుడు అరెస్టు చేయడం దురదృష్టకరమని తెలుగుదేశం పార్టీ పాలేరు అసెంబ్లీ ఇన్చార్జి కొండబాల కరుణాకర్ అన్నారు. ఏపీలో చంద్రబాబు నాయుడు అరెస్టు నిరసనగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాల కరుణాకర్ మాట్లాడుతూ ఏపీలో ఉన్న జగన్ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలను అవినీతికి పాల్పడుతూ కేంద్ర ప్రభుత్వం అండతోనే చంద్రబాబును అరెస్టు చేశారని ఆరోపించారు. జగన్ ప్రభుత్వానికి 8 నెలల సమయం ఉందని ఆ తర్వాత ఏపీలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని వచ్చిన వెంటనే జగన్మోహన్ రెడ్డి జైలుకు పోవడం



ఖాయమని జోష్యం చెప్పారు. 17వ తారీఖున ఖమ్మం నగరంలో వేలాదిమంది తో బైక్ ర్యాలీ ఉంటుందని పార్టీలకు అతీతంగా చంద్రబాబు నాయుడుకి మద్దతుగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు నామ ప్రసాద్, కార్యదర్శి ఇస్లావత్ ప్రసాద్, మండల నాయకులు కొప్పుల వెంకటరావు, కోలిశెట్టి బిక్షం గోకనపల్లి సత్యం, మల్లిడు నాగేశ్వరావు మద్దిని అప్పారావు షేక్ పాషా ఉయ్యాల ఉపేందర్ గన్నవరపు నాగరాజు గొల్లపూడి వెంకన్న వీరవెల్లి శ్రావణ్ గడి పుడి రాజా బండారు నాగయ్య మద్దినేని అప్పారావు షేక్ రజాక్ ఇస్లావత్ నామ , మద్దిని అప్పారావు, గొర్రెపాటి కృష్ణమోహన్, వంగవీటి కృష్ణమూర్తి, బుల్లి కొండ హనుమంతు దాసరి జనార్ధన్ కనమర్లపుడి రమేష్ నరాటి బాలకృష్ణ పుసులూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ క్షౌరవృత్తిదారుల దినోత్సవం

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 16 (మనం న్యూస్)ః** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామం లో తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సారపాక సెంటర్లో జెండా ఆవిష్కరించారు. అనంతరం కమిటీ సభ్యులు



బూర్గంపహాడ్ మండల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ ని మర్యాద పూర్వకంగా కలిసి ప్రతి నెల 250 యూనిట్లు కరెంటు ఉచితంగా అందజేయడమే కాకుండా చేతివృత్తుల వారికి సాయం కింద లక్ష రూపాయలు సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని ఇంత మంచి పనులు చేస్తున్న కేసీఆర్ కి తాము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలియజేశారు. నాయి బ్రాహ్మణుల్లో ఇల్లు లేని పేదలకు గృహలక్ష్మి పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఉప్పెర్ల సీతారాములు, ప్రధాన కార్యదర్శి నరసింహారావు, వైస్ ప్రెసిడెంట్ నంద్యాల ఏడుకొండలు,కార్యదర్సి వల్లోజు శ్రీను, కోశాధికారి దడిగల యం.నాగేశ్వరరావు,గౌరవ అధ్యక్షులు ఉప్పెర్ల అన్నారావు, ఆర్గనైజర్స్ దడిగల రమణయ్య, నాగయ్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయుధ పోరాట వారోత్సవాలు

**దమ్మపేట, సెప్టెంబర్ 16(మనం న్యూస్ ః** మండలంలో ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట యోధుల 75వ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సభ్యులు శివ కృష్ణ స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దమ్మపేట మండలం సహాయ కార్యదర్శి ధర్మ మండల నాయకులు జండా లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివ కృష్ణ, ధర్మ మాట్లాడుతూ దమ్మపేట ప్రాంతంలో పేద ప్రజల పక్షాన గిరిజనులు పక్షాన వారి హక్కుల కోసం ఉడతనేని పుల్లయ్య తోట వెంకటేశ్వర్లు యార్లగడ్డ శ్రీరాములు పోరాడారని తెలిపారు. వారి స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలన్నారు.



ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల మహిళా సమైక్య నాయకురాలు జాన్ బి తుపాకుల శాంతి కుమారి దళిత సంఘం నాయకురాలు నక్క నాగమణి ఏఐటియుసి నాయకులు దొంగ లక్ష్మీనారాయణ ఏఐవైఎఫ్ నాయకులు ముచ్చర్ల వెంకటేష్ శ్రీమన్నారాయణ గిరిజన సంఘం నాయకులు కూరం ప్రసాదు నాగేశ్వరరావు వెంకటేష్ పాల్గొన్నారు.

# జెడ్పీటిసి ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరికలు

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 16 (మనం న్యూస్)ః** బూర్గంపహాడ్ మండలం నుండి పలు గ్రామాల నాయకులు, కార్యకర్తల దిన,దిన చేరికలు పలు పార్టీ నాయకుల గుండెలో గుబేలు పుట్టిస్తున్నాయి. ఇప్పటికే నెలలోనే బూర్గంపహాడ్, నాగినిప్రోలు రెడ్డిపాలెం, పినపాక పట్టి నగర్,సారపాక, పట్టణంలోని గాంధీ నగర్, భాస్కర్ నగర్ తోపాటు మండలంలోని పలు గ్రామాల ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షిణితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. ఈ క్రమంలో బూర్గంపహాడ్ మండల పరిధిలోని సొంపల్లి గ్రామ పంచాయతీ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులుమడకం రాజారావు, బోరెం బక్కారావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బర్ల జోగయ్య ని బూర్గంపహాడ్ మండల జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాస రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పార్టీ మండల యూత్ ప్రసిడెంట్ గోనెల నాని మండల ముఖ్య నాయకులు మేకల సతీష్ సారాపాక టౌన్ వైస్ ప్రెసిడెంట్ చట్టు ఆంజనేయులు పలువురు ప్రజాప్రతినిధులు,పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ ఉత్సవాలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

## – జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి
## – నిఘా నేత్రం–7992123234(వాట్సాప్) నెంబర్ కు జిల్లా ప్రజలు అడ్రస్ లొకేషన్ పంపితే పోలీస్ గస్తీ పెడతాం
## – జిల్లా పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన నేరసమీక్ష సమావేశంలో ఎస్పీ



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 16 (మనంప్రతినిధి):** జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి శనివారం నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ మంటపాలను ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీలతో సమావేశాలు ఏర్పాటు చేసి వారికి నియమ నిబంధనలను వివరించాలని సూచించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి నిమజ్జనానికి భద్రాచలం వద్ద గోదావరి నదికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.నిమజ్జన ఊరేగింపుగా వెళ్లే సమయాల్లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా రూట్ మ్యాప్ లను సిద్ధం చేసుకోవాలని తెలిపారు.రౌడీ షీటర్లు,అసాంఘిక శక్తుల కార్యకలాపాల పట్ల ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.పండుగల సమయాల్లో మరియు సాధారణంగా ఎక్కువ రోజులు ఇంటికి తాళం వేసి దూరప్రాంతాలకు వెళ్లే వారు జిల్లా నిఘా నేత్రం 7992123234 నంబరుకు వారి పేరు,ఇంటి చిరునామా,జీపిఎస్ లొకేషన్ ను వాట్సాప్ ద్వారా పంపి పోలీసులకు సమాచారం అందిస్తే ఆ పరిసర ప్రాంతాల్లో పోలీస్ పెట్రోలింగ్ ను ముమ్మరం చేస్తామని తెలియజేసారు.ఈ విధంగా చేయడం ద్వారా దొంగతనాలు జరగకుండా నివారించవచ్చని అన్నారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గంజాయి రవాణా,మట్కా,క్రికెట్ బెట్టింగులకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలని తెలియజేసారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రాపర్టీ కేసుల్లో నేరస్తులను పట్టుకోవడంలో కృషి చేసి బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, పాల్వంచ డిఎస్పీ వెంకటేష్, మణుగూరు డిఎస్పీ రాఘవేంద్రరావు, ఇల్లందు డిఎస్పీ రమణమూర్తి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి, సైబర్ క్రైమ్స్ డిఎస్పీ కృష్ణయ్య మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సమావేశాల్లో మహిళ బిల్లును ప్రవేశపెట్టాలి



**భద్రాచలం, సెప్టెంబర్ 16( మనం న్యూస్) :** ఈ పార్లమెంటు సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెటాలని భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లం వెంకట్రావు, మండల అధ్యక్షులు ఆరికెల్ల తిరుపతిరావు వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అనుమతికి నోచుకోని మహిళా బిల్లును ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్, చింతాటి చిట్టిబాబు, ఎండి నవాబ్, నర్ర రాము జాయింట్ సెక్రెటరీ బంబోతుల రాజీవ్, రత్నం రజినీకాంత్, మహిళా సెక్రటరీ ములకలపల్లి మదారి మాజీ సర్పంచ్ భూక్యా శ్వేత మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి మైథిలి బేబీ, యూత్ డివిజన్ నాయకులు మల్లెల లోకేష్ యూత్ మండల అధ్యక్షులు గాడి విజయ్ సెక్రటరీ ఆకుల వెంకట్,కోశాధికారి మాచినేని భాను, కనకదుర్గ అమ్మవారి చైర్మన్ చింతడి రామకృష్ణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్

## – జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు మహిమూద్ ఖాన్



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 16 (మనంప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేసి తీరుతామని భద్రాద్రి కొత్తగూడెం డిసిసి మైనార్టీ జిల్లా అధ్యక్షుడు మహిమూద్ ఖాన్ పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో విద్యానగర్ కాలనీలోని లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ కరీం పాషా అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో చుంచుపల్లి, లక్ష్మీదేవి పల్లి, రామవరం, కొత్తగూడెం పట్టణం, సుజాతనగర్ పాల్వంచ మండలాలకు చెందిన మైనార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా పేదరికం అనుభవిస్తున్నది కేవలం ముస్లింలేనన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి ఓట్లు దండుకుంటుంది తప్పితే, ముస్లింలకి ఈరోజు వరకు ఎలాంటి లబ్ధి చేకూరలేదన్నారు. ఎన్నికల సమయంలో 12 శాతం రిజర్వేషన్ అమలు చేస్తానని హామీ ఇచ్చి 10 సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు దాని ఊసే లేదన్నారు. ఐదు నియోజకవర్గాల్లో ఇప్పటివరకు ఒక్క ముస్లింకు కూడా డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించలేదన్నారు. ఈ తొమ్మిదిన్నర సంవత్సరాల్లో ఒక్క మైనార్టీ కూడా మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వలేదన్నారు. ఇప్పుడు మళ్లీ ఎన్నికలు వస్తున్న సమయంలో మైనార్టీ బంద్ పేరుతో ముస్లింలను బురిడి కొట్టించాలని చూస్తున్నారని. ముస్లిం సోదరులు ఎవరూ నమ్మొద్దు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు, అర్హులందరికీ ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు, ముస్లిం యువతకు ఉద్యోగ, ఉపాధి, అవకాశాలు, కల్పిస్తామని, స్వయాన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ మైనార్టీ అధ్యక్షులు షేక్ జానీ పాషా, సుజాతనగర్ మైనారిటీ మండల అధ్యక్షులు షేక్ ,అజ్జు పాషా, పాల్వంచ మండల మైనార్టీ అధ్యక్షుడు షేక్.దస్తగిరి, పటాన్ .గౌరే బాబా, షాబీర్, ఖాన్, షేక్ మౌలానా, రహీం, జానీ ,ఎంఎ కయ్యూం .ఎండి. ఖమర్, అమీర్, ఇస్మాయిల్, కరీం, నయీమ్, ఖయ్యూం, ఖలీల్ వార్డ్ మెంబర్ గౌస్ భాయ్ , అయూబ్, ఉస్మాన్, గౌసుద్దీన్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట యోధుల వారసత్వాన్ని కొనసాగిద్దాం

## సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం



**పాల్వంచ సెప్టెంబర్ 16 ( మనం న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాటానికి నాందిపలికింది ఎర్ర జెండానేనని, తెలంగాణను విశాల భారతంలో విలీనం చేసి స్వేచ్ఛాయుత తెలంగాణను నిర్మించింది కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. శనివారం స్థానిక పాత ఆర్డీవో కార్యాలయం రోడ్లో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను పార్టీ జెండాను ఆవిష్కరించి నిర్వహించారు. తొలుత అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, వీ పద్మజ, డి సుధాకర్, గుండాల నాగరాజు, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, శనగారపు శ్రీనివాస్ రావు, నరహరి నాగేశ్వరరావు, కాసర్ల రామారావు, వెంకన్న, బిక్కులాల్, ఎండి పాషా, జకరయ్య, రవి, రామకృష్ణ, గోపీనాయక్ పున్నయ్య, రమేష్, శ్రీను, యల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతోంది కమ్యూనిస్టులే

## – అమరుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం
## – సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 16 (మనంప్రతినిధి) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుల స్ఫూర్తితో నేటితరం కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా చుంచుపల్లి మండలం, రుద్రంపూర్, గౌతంపూర్ సింగరేణి కార్మిక ప్రాంతాల్లోని తెలంగాణ పోరాట యోధులు, ఈ ప్రాంత అమరవీరులు దేవూరి శేషగిరిరావు, టిబి.విఠల్ రావు, మనుబోతుల కొమురయ్య విగ్రహాల వద్ద పార్టీ జెండాలను ఆవిష్కరించిన అనంతరం పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తికోసం జరిగిన వీరోచిత పోరాటంలో నాలుగు వేల మంది కమ్యూనిస్టులు రకర్తర్పణం చేశారని తెలిపారు. వారి పోరాటాలు, ప్రాణత్యాగంతోనే తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిందని, తెలంగాణ ప్రాంతం విశాల భారతంలో విలీనమైందన్నారు. నేటి పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై వీరతెల రైతాంగ సాయుధ పోరాట యోధుల స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా, మండల నాయకులు దమ్మాలపాటి శేషయ్య, వై.శ్రీనివాసరెడ్డి, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున్ రావు, కందుల భాస్కర్, తోట రాజు, గుమ్మడి సాగర్, జె. గట్టయ్య, గుండా రాజేశ్వరరావు, ఉమాయున్, ఎస్.కె. ఫహీమ్. రత్నకుమారి, లక్ష్మీనారాయణ, నూనావత్ గోవిందు, మార్వల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సమ్మెను ఉధృతం చేయాలి

## – ఏఐటీయూసీ, సీఐటీయూ జిల్లా నేతలు నరాటి, ఏజే

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 16 (మనంప్రతినిధి) :** కనీస వేతనాలు, క్రమబద్ధీకరణ, చట్టపరమైన హక్కుల అమలుకోసం అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మె, ఆందోళనా కార్యక్రమాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఏఐటీయూసీ, సీఐటీయూ జిల్లా నాయకులు నరాటి ప్రసాద్, ఏజే రమేష్ అన్నారు. స్థానిక శేషగిభవన్ నందు శుక్రవారం జరిగిన ఏఐటీయూసీ, సీఐటీయూ జిల్లా నాయకులు, అనుబంధ అంగన్వాడీ అసోసియేషన్ల వుమ్మడి సమావేశం గౌనె మణి, వెంకటమ్మ, అరుణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ 16న పెద్ద ఎత్తున కలెక్టరేట్ కార్యాలయం ముట్టడించనున్నట్లు అదేవిధంగా సెప్టెంబర్ 17న పంచాయతీ, మున్సిపల్ పాలక మండలి సభ్యులు, మదర్స్ కమిటీలకు సామూహిక వినతి పాత్రలు అందించాలి నిర్ణయించారు. 18న వియకచవితి పండుగ రోజు నిరసన దీక్షల శిభిరాన్ని యధాతందంగా కొనసాగించాలని, 19న అన్ని మండల కేంద్రాల్లో రాజకీయ పక్షాలు, సామాజి సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మద్దతు కూడగట్టాలని, అదేవిదంగా 20న ఎమ్మెల్యేల ఇండ్లు, క్యాంపు కార్యాలయాలను ముట్టడించాలని సమావేశం తీర్మానించింది. అంగన్వాడీ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. సమావేశంలో అసోసియేషన్ల నాయకులు గౌనె మణి, రెడ్డి అరుణ, భూక్యా లలిత తదితరులు పాల్గొన్నారు.

## పశు గర్భకోస వ్యాధుల చికిత్స శిబిరం



**వైరా రూరల్, సెప్టెంబర్ 16(మనం న్యూస్):** వైరా మండలం ముసలిమడుగు గ్రామం నందు పశుగణాభివృద్ధి సంస్థ వైరా వారి ఆధ్వర్యంలో పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని శనివారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చింతనపు సుధారాణి ప్రారంభించారు. వైరా మండల పశు వైద్యాధికారి ఎం రాకేష్ మాట్లాడుతూ రైతులకు లింగ నిర్ధారితా కృత్రిమ గర్భవతి వల్ల అన్ని ఆడదూడలు పుట్టడం వలన రైతులకు రెట్టింపు ఆదాయం పొందుతారని తెలిపారు. ఈ శిబిరంలో 18 పశువుల గర్భ కోసం వ్యాధులకు చికిత్స, 10 సాధారణ చికిత్సలు, 28 గీత దూడలకు నత్తలమందు తాగించారు. గోపాలమిత్ర సూపర్వైజర్ టి లక్ష్మణ చారి, గోపాలమిత్రులు జి నరేష్, బి కృష్ణయ్య, వి వెంకయ్య, డి శేషగిరి, ఈ ప్రభాకర్, షేక్ ఖాసిం, సాహిబ్ తదితరులు పాల్గొన్నారు.

## 5,6,7 తేదీల్లో సమ్మెను విజయవంతం చేయాలి

### ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య



**ఇల్లందు, సెప్టెంబర్ 16( మనం న్యూస్):** ఇల్లందు ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరిస్ వర్కర్స్ యునియన్ బ్రాంచి నూతన కౌన్సిల్ సమావేశం శనివారం ఏఐటీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె సారయ్య. పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 5, 6, 7 తేదీల్లో సమ్మెను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో బ్రాంచి కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, బ్రాంచి సహయ కార్యదర్శులు కొంగర వేంకటేశ్వర్లు, గడదాసు నాగేశ్వరరావు, బ్రాంచి ఆర్గనైజింగ్ కార్యదర్శులు కొరిమి సుందర్, సంజీవ చారి,టిజేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ, నాయకులు బొల్లేద్దుల శ్రీనివాస్,భానోత్ బాలాజీ,దాట్లవేంకటేశ్వర్లు, ప్రసాద్ రెడ్డి, పైడిరాజు, లక్ష్మణ్ రావు, పాపారావు,వీరన్న, షబ్బీర్,వేంగళ రవి, అశోక్, రవికుమార్, చెరుకు సారయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందుసింగరేణి ఎయిడెడ్ పాఠశాలలో ప్రపంచ ఓజోన్ దినోత్సవం



**ఇల్లందు, సెప్టెంబర్ 16 (మనం న్యూస్):** ఇల్లందు ఏరియా లోని సింగరేణి పాఠశాల లో శనివారం ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ జీ.వీ. మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పాఠశాల విద్యార్థులకు ఓజోన్ పొరను దెబ్బ తీయుటకు ప్రధాన కారణం కృత్రిమ రసాయనాలు అని వాటి వాడకాన్ని తగ్గించేందుకు అందరికీ అవగాహన కలిగి ఉండాలని,ఓజోన్ పొరను రక్షించుకోవడం మనందరి బాధ్యతని తెలియజేశారు. అనంతరం ప్రపంచ ఓజోన్ దినోత్సవం ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిప్పర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు మేరీ, విష్ణుప్రియ, పద్మావతి, వీరభద్రయ్య, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి పనికి పైసా వసూల్

### సమయపాలనలో ఇష్టారాజ్యం



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 16 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల ప్రభుత్వ కార్యాలయాల్లో ఎటువంటి పని జరగాలన్నా పనికి సంబంధించిన ఫైలు ముందుకు వెళ్లాలన్నా పైసలు లేనిది పని జరిగే పరిస్థితి లేదని సిపిఐ (ఎమ్మెల్) డెమోక్రసీ జిల్లా నాయకులు డి.పూనంచంద్ పేర్కొన్నారు. ఏదో ఒక రూపంలో వారికి ఆమ్యామ్యాలు అందితే ఆ పని సవ్యంగా ముందుకు సాగిపోతుందన్నారు. లేకపోతే పొర్లు దండాలు పెట్టిన కార్యాలయం చుట్టూ ఎన్ని రోజులు తిరిగిన పని మాత్రం జరగదని ఆయా ఆఫీసులకు వచ్చిన బాధితులు తమగోడు వెళ్లబుచ్చుతూ వాపోతున్నట్లు పున్నంచంద్ తెలిపారు. కొరడా జులిపిస్తేనే అధికారులలో మార్పు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. జిల్లా అధికారులు సైతం వారానికి ఒకసారి కానీ నెలలో రెండు సార్లు అయిన ప్రభుత్వ కార్యాలయాల పనితీరుపై ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కోరారు.

# 22, 23,వార్డుల్లో కుక్కల స్వైరవిహారం

### చిన్నారులపై దాడులు చేసిన కుక్కలు ఎట్టించుకోని మున్సిపల్ అధికారులు



**ఇల్లందు, సెప్టెంబర్ 16 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 24 ఏరియా 23, 22వ, వార్డులు కుక్కలు సైరవిహారం చేస్తూ బయటికి వచ్చిన చిన్నారులను పెద్దలను దాడులు చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి. శనివారం ఉదయం స్కూల్ కి వెళ్తున్న ఇద్దరు(యాసీన్ పిల్లలు) పిల్లలను మైనార్టీ స్కూల్ సమీపంలో దాడులు చేసి తీవ్రంగా గాయపరిచాయి. వందల సంఖ్యలో ఈ రెండు వార్డులలో కుక్కలు స్వైరవిహారం చేస్తుండడంతో ప్రజలు చిన్నారులు వృద్ధులు బయటికి రావాలంటేనే గజగజ వణికే పరిస్థితి నెలకొంది. అనేక సందర్భాల్లో స్థానిక వార్డు కౌన్సిలర్లకి ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని ప్రజలంటున్నారు.

**కుక్కల్ని పెంచి పోషిస్తున్న చికెన్ షాప్.దుకాణదారులు**

చికెన్ షాప్ లో పనిచేస్తున్న సిబ్బంది సాయంత్రం వేళలో మిగిలినటువంటి పచ్చి మాంసం ముక్కలను తీసుకువచ్చి వీధుల్లో తిరుగుతున్న కుక్కలకు వేస్తున్నారు. మాంసానికి అలవాటు పడిన కుక్కలు అవి దొరకని సమయంలో మనుషులను కరిచేందుకు ఎగబడుతున్నాయని ప్రజలంటున్నారు. ఈ విషయాన్ని గతంలో స్థానిక వార్డు కౌన్సిలర్లకు మున్సిపల్ సిబ్బందికి చెప్పినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు. ప్రధానంగా గోవిందు సెంటర్లోని సుధాకర్ చికెన్ షాపులో పనిచేస్తున్న 24 ఏరియాకి చెందిన ఒకరిద్దరు వ్యక్తులు నిత్యం అదే పనిగా పచ్చి మాంసం ముక్కలను తీసుకువచ్చి కుక్కలకు వేస్తున్నారని తెలుపుతున్నారు. ఈ విషయమై అనేకమార్ల సదరు వ్యక్తిని హెచ్చరించినప్పటికీ ఆయన వ్యవహార శైలిలో ఎలాంటి మార్పు రాకపోవడం ఆయన ఒంటెద్దు పోకడకు నిదర్శనం. చికెన్ షాప్ యజమానులు వారు పనిచేస్తున్న సిబ్బంది పచ్చి మాంసం ముక్కలను తీసుకువెళ్లకుండా కట్టడి చేయాల్సిన బాధ్యత వారిపై ఉంది. ఇక ఇదే ప్రాంతాన్ని చెందిన ఓ వ్యక్తి రెండు మూడు కుక్కలను పెంచుతూ మనుషులపై ఎగబడుతున్న కరుస్తున్న అటుగా వెళుతున్న వాహనాలపైకి వస్తున్న వాటిని కట్టడి చేయకుండా ఎవరైతే నిలదీస్తారు వారిని దూషించడం అవసరమైతే దాడికి సైతం సిద్ధం కావడం జరుగుతుంది ఈ విషయమై స్థానిక వార్డ్ కౌన్సిలర్ సైతం చెప్పినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. గతంలో వీధి కుక్కలపై సర్వే చేసిన సిబ్బంది సైతం వీరి పెంపుడు జంతువుల విషయమై ఫిర్యాదు చేసిన ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. ఈ విషయమై స్థానిక మున్సిపల్ కమిషనర్ చైర్మన్ ఎమ్మార్వో ఎంపీడీవో లకు సిద్ధమయ్యారు. ఫిర్యాదు చేసేందుకు బస్తీ వాసులు సిద్ధమయ్యారు.

## సీఎంఓ డిప్యూటీ సిఎంఓలతో సింగరేణి డైరక్టర్ పర్సనల్ ఫైనాన్స్ బలరాం రివ్యూ



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 16 (మనంప్రతినిధి):** సింగరేణి డైరెక్టర్ పర్సనల్ ఫైనాన్స్ ఎన్. బలరాం సిఎంఓ పి సుజాతతోపాటు అన్ని ఏరియాల సింగరేణి హాస్పిటల్స్ లో పని చేసే డిప్యూటీ సిఎంఓ లతో సింగరేణి మెయిన్ హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (పా) ఎన్ బలరాం మాట్లాడుతూ, సింగరేణి మెయిన్ హాస్పిటల్ మరియు అన్ని ఏరియాల ఆసుపత్రులు మరియు డిస్పెన్సరి ల ఉద్యోగులకు మెరుగైన సేవలను మెరుగు పర్చడానికి అన్ని విధాలా సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ సుముఖంగా ఉన్నారని, అందులో భాగంగా సింగరేణి ప్రధాన ఆసుపత్రి సహా అన్ని ఏరియా ఆసుపత్రులను ఆధునీకరించామని, అన్ని స్పెషాలిటీ వైద్యులు అందుబాటులో ఉండేందుకు వీలుగా ఇటీవల మరికొంత మంది స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించుకున్నామని అన్నారు. సింగరేణి ఉద్యోగులకు కార్పొరేట్ తరహా వైద్యం మన సింగరేణి ఆసుపత్రులలో అందించాలని, కీళ్ల మార్పిడి ఆపరేషన్ లాంటి వాటితో పాటు ఇతర ఆపరేషన్లు కూడా మన ఆసుపత్రులలోనే చేసుకునే విధంగా చర్యలను చేపట్టాలని తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా మన ఆసుపత్రులలో కూడా 5 కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక వైద్య పరికరాలను సమకూర్చుకుంటున్నామని అన్నారు. అదే విధంగా సింగరేణిలోని అన్ని ఏరియాల్లో గల ఏరియా ఆసుపత్రులు, డిస్పెన్సరీలలో అన్ని వేళలా అన్ని రకాల మందులను మరియు వైద్య పరికరాలని అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. సింగరేణి సంస్థ కార్మికులతోపాటు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం మరియు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అన్ని ఏరియాల ఆసుపత్రులలో సౌకర్యాలను మెరుగుపరిచేందుకు డాక్టర్లతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఎంఓ పి.సుజాత, ఏసిఎంఓలు విక్టర్ వందనం, డిప్యూటీ సిఎంఓలు సునీలా, పద్మజా, కిరణ్ రాజ్ కుమార్, ఉషారాణి, ఎం.కుమారి, పి.రమేష్ బాబు, కే.బాల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## దళితులను ఆదుకున్నది సీఎం కేసీఆర్ ఒక్కరే

### బిఆర్ఎస్ ఎస్సీ సెల్ ఇంచార్జ్ మేకల్ శ్యామ్



**ఇల్లందు, సెప్టెంబర్ 16 (మనం న్యూస్):** బిఆర్ఎస్ ఇల్లందు పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, 3వార్డు ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ కొక్కు నాగేశ్వరావు బిఆర్ఎస్ ఎస్సీ సెల్ ఇన్చార్జి-ఇల్లందు మేకల శ్యామ్ ఆధ్వర్యంలో 3వ వార్డ్ ఎస్సీ సెల్ కమిటీనీ ఎన్నుకున్నారు. ఈ సందర్భగా శ్యామ్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ అసమానతలకు గురి అవుతున్న దళిత జాతి అభ్యున్నతి కోసం మనసుపెట్టి పనిచేసే మహోన్నత వ్యక్తి సీఎం కేసీఆర్ ఒక్కరే అని అన్నారు. రాబోవు కాలంలో కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ ఎంఎల్ఏగా హరిప్రియను గెలిపించు కుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు ఆదూరి రవి, నారపాక వసంత్, బొప్పి భాగ్యలక్ష్మి, అబ్బూరి సునీల్, పండగ ప్రసాద్. గరికపాటి సంజీవరావు, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ సైదులు, కొక్కు సరిత, ఎండి నయం, కొక్కు వెంకటేష్, నక్క ఉపేందర్, అశోక్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు..

# కమ్యూనిస్టుల పోరాట ఫలితమే విలీనం

## చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి -పాలకుల్లో పెరుగుతున్న అణచివేత ధోరణి
## జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం
## మీడియా సమావేశంలో సిపిఐ నేత కూనంనేని



**ఖమ్మం, సెప్టెంబర్ 16(మనం బ్యూరో) :** కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే తెలంగాణ ప్రాంతం భారతదేశంలో విలీనమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. బిజెపి లాంటి మతతత్వ శక్తులు చరిత్రను వక్రీకరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. శనివారం ఖమ్మం సిపిఐ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాయుధ పోరాట 75వ వార్షికోత్సవాలను కమ్యూనిస్టు పార్టీ ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ఇటీవల కాలంలో చరిత్రను వక్రీకరించడంలో ముందు భాగాన నిలిచిన బిజెపి తెలంగాణ చరిత్రను కూడా వక్రీకరిస్తుందని తెలంగాణ సాయుధ పోరాటం భూమి, భూక్తి, విముక్తి కోసం జరిగిందని కానీ బిజెపి హిందు, ముస్లిం పోరాటంగా చూపించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. అమితాకు తెలంగాణ సాయుధ వార్షికోత్సవాలతో ఏమి పని అని ఆయన ప్రశ్నించారు. కేవలం మత ఘర్షణలు సృష్టించేందుకే బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. కమ్యూనిస్టుల సాయుధ పోరాట ఫలితంగానే 10 లక్షల ఎకరాల భూమి పంచబడిందని మూడు వేల గ్రామాలు విముక్తి చెందాయన్నారు. బిజెపి విముక్తి కానీ, కేసిఆర్ సమైక్యత కానీ ఓట్ల కోసం తప్ప ప్రజల కోసం కాదన్నారు. 2001 వరకు త్రివర్ణ పతాకాన్ని గౌరవించని ఆర్ఎస్ఎస్ దాని ప్రధాన సంస్థ బిజీపి సమైక్యత గురించి, దేశం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. బిజెపి ఉత్సవాలు, నినాదాల వెనుక కుట్ర దాగి ఉందన్నారు. నిజాం ప్రభుత్వం కంటే కాంగ్రెస్ వారే ఎక్కువ మంది కమ్యూనిస్టులను చంపారని ఆయన తెలిపారు. చనిపోయిన వారిలో ముస్లింలు కూడా ఉన్నారన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. సమైక్యత దినం ఎందుకో కేసిఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. సమైక్య రాష్ట్రంలో గొంతు చించుకున్న కేసిఆర్ ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు. జమిలీ ఎన్నికలను సిపిఐ వ్యతిరేకిస్తుందన్నారు. బలవంతపు జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య, స్ఫూర్తికి విరుద్ధమని సాంబశివరావు తెలిపారు. ఎఫ్ఎఆర్లో పేరు లేకుండా చంద్రబాబును అరెస్టు చేయడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. కవిత కేసును ప్రస్తావిస్తూ అవినీతి విషయంలో విపక్షాలకో నీతి, అధికార పక్షానికి మరొక నీతిని పాటించడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. పొత్తులకు సంబంధించి సాంబశివరావు మాట్లాడుతూ పొత్తుల కోసం తాము వెంపర్లాడటం లేదని సానుకూలంగా చర్చలు జరిగినప్పుడు తగు రీతిలో స్పందిస్తామన్నారు. మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్. రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, సిద్దినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లగూడెంలో తుమ్మల అనుచరుల సంబరాలు





**ఖమ్మం, సెప్టెంబర్ 16(మనం న్యూస్) :** మాజి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఖమ్మం క్యాంప్ ఆఫీస్ గొల్లగూడెం నందు తుమ్మల అభిమానులు సంబరాలు చేసుకున్నారు. టపాసులు పేల్చి, సంబరాలు జరుపుకున్నారు.

## డిగ్రీ విద్యార్థి కి ఈ.పి.టి.ఆర్.ఐ రాష్ట్ర ప్రధమ బహుమతి



**ఖమ్మం, సెప్టెంబర్ 16(మనం న్యూస్) :** స్థానిక ఎ.స్.ఆ.ర్.బి.జి.ఎ.న్.ఆ.ర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో బి.ఎస్.సి బి.జడ్.సి ద్వితీయ సంవత్సరం చదువుతున్న బి.మనోజ్ శనివారం నాడు అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ , తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సంయుక్తంగా ఓజోన్ పొర పరిరక్షణ అనే అంశంపై హై దరాబాద్ లో నిర్వహించిన పవర్పాయింట్ ప్రెజెంటేషన్ పోటీ లోరాష్ట్ర స్థాయిలో ప్రధమ బహుమతి సాధించి, ప్రిన్సిపల్ సెక్రటరీ ఏ.వాణీప్రసాద్ చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అభినందన పూర్వక ప్రకటనలో తెలిపారు. జువాలజీ విభాగాధిపతి డా.సీహెచ్.శ్రీనివాసులు, అధ్యాపకులు డా.ఎం సునంద, డా.వి.రవిశంకర్, డా.శ్రీనివాస కుమార్, డా.ఎం.వెంక టేశ్వరరావు, మైక్రో బయాలజీ విభాగాధిపతి అనితకుమారిఅభినందించారు.

## 1254 కార్లతో విజయభేరికి పొంగులేటి శ్రేణులు

### – ఖమ్మం సత్తా చాటేందుకు ఉవ్విళ్లూ..



**ఖమ్మం, సెప్టెంబర్ 16(మనం న్యూస్):** విజయభేరి విజయవంతంలో ఖమ్మం సత్తాచాటాలని ఉమ్మడి ఖమ్మంజిల్లా కాంగ్రెస్ పార్టీకి చెందిన పొంగులేటి శ్రేణులు ఉవ్విళ్లూరుతున్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా సుమారు 1254 కార్లలో తరలివెళ్లేందుకు భారీ ఏర్పాట్లు చేసుకున్నారు. తొలుత ఉదయం 10గంటల కల్లా ఆయా నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన కార్లన్ని ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్ కు చేరుకుంటాయి. తదనంతరం ఆ కార్లన్ని ర్యాలీగా బయలుదేరి విజయభేరి సభ జరిగే ప్రాంగణానికి చేరుకుంటాయి. భారీ జెండాలు, ప్లెక్సీలు, కార్లకు స్టిక్కర్లతో ప్రదర్శనగా వెళ్లేందుకు ప్రణాళిక రూపొందించుకున్నారు. పాలేరు నుంచి 180, ఖమ్మం నుంచి 240, వైరా నుంచి 115, సత్తుపల్లి నుంచి 150, మధిర నుంచి 105, ఇల్లందు నుంచి 145, కొత్తగూడెం నుంచి 105, అశ్వారావుపేట నుంచి 109, భద్రాచలం నుంచి 30, పినపాక నుంచి 75 కార్లతో విజయభేరికి పొంగులేటి శ్రేణులు తరలనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లును పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో 2వ రోజు దీక్షలు




**ఖమ్మం, సెప్టెంబర్ 16(మనం న్యూస్) :** టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా శనివారం రెండో రోజు టిడిపి ఖమ్మం పార్లమెంట్ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహిచారు. ఈ కార్యక్రమానికి ఖమ్మంలోని నలు మూలల నుంచి ఇతర పార్టీల నాయకులు వచ్చి మద్దతు తెలిపారు. ఏనాడు జెండా పట్టని వ్యాపారులు సైతం రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ బోర్డుపై బాబుకు మద్దతుగా సంతకాలు చేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్, రాష్ట్ర మహిళా కార్యదర్శి చుండూరు రాజేశ్వరి, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగార్జునపు శ్రీనివాస్ , పాలడుగు క్రిష్ణప్రసాద్ , పారుపల్లి సురేష్ , పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు మందపల్లి రజిని,చంద్ర రవి, పొదిల భూపతి, కన్నేటి పృద్వి, కూచిపూడి జై చౌదరి , చింతనిప్పు నాగేశ్వరరావు చావా నరేంద్ర , దోండేటి సురేష్ , పద్మనాబుల నారాయణరావు , నర్వనేని శంకర్ , ఊట్ల జగన్ , చావా అజయ్ , చావా కోటేశ్వరరావు జక్కంపూరి రామాంజనేయా తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికోద్యమంలో ఐక్య పోరాటాల దిక్సూచి ఎస్‌డబ్ల్యూఎఫ్

### ఘనంగా ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఖమ్మం, సెప్టెంబర్ 16(మనం న్యూస్) :** ఆర్టీసీ కార్మికోద్యమంలో ఐక్య పోరాటాలకు దిక్సూచిగా, ఐక్య పోరాటాల సంఘం గా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అగ్రభాగాన నిలిచిందని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆవిర్భావంతోనే ఆర్టీసీలో ఐక్య పోరాటాల ఒరవడి ప్రారంభమైందని భారత కార్మిక సంఘాల కేంద్రం (సిఐటియు( ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం ఉదయం ఖమ్మం లోని సి హెచ్ వి రామయ్య స్మారక భవనం వద్ద గుండు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటైన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 45వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో కళ్యాణం వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఐక్యపోరాటాలు వర్ధిల్లాలనే కార్యకర్తల నినాదాల మధ్య శ్వేతారుణ ఎస్ డబ్ల్యు ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ చంద్ర వెంకట్రామయ్య (సిహెచ్ వి రామయ్య) చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళ్యాణం వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాల సంఘం గా ఆర్టీసీ రంగంలో అనేక ఐక్య పోరాటాల రూపకల్పనలో ,నిర్మాణంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అగ్రభాగాన నిలిచిందన్నారు. రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి ప్రసంగిస్తూ ఆర్టీసీ ఉద్యోగుల్ని ప్రభుత్వంలో విలీనం చేయడాన్ని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ గా సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని, అదే సందర్భంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరిగా ప్రభుత్వంలో విలీనం తర్వాత తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు అన్యాయం జరగకూడదనేదే ఎస్ డబ్ల్యూ ఎఫ్ విధానమని అన్నారు. దీనికి సంబంధించి ఎస్ డబ్ల్యూ ఎఫ్ గా అధ్యయనం చేసిన సమస్యలను, పరిష్కారాలను ఆర్టీసీ యాజమాన్యం ముందు ప్రభుత్వం ముందు ఉంచినట్లు తెలిపారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ సిహెచ్ వి రామయ్య చిత్రపటానికి పాల్గొన్న సభ్యులందరూ పూలతో నివాళులర్పించిన ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్,ప్రచార కార్యదర్శి తోకల బాబు,ఉపాధ్యక్షులు వి.రమేష్,ఖమ్మం డిపో సహాయ కార్యదర్శి పగిళ్లపల్లి నరసింహారావు నాయకులు మిర్యాల వెంకటేశ్వర్లు ,ఎ.కిరణ్, ఐతంరాజు నాగేశ్వరరావు, బి.భాస్కర్, ఎండి.గౌస్, బి.వెంకటేశ్వర్లు, బి.శంకర్, ఆర్.ఈ.ఎన్.కుమార్, గడ్డం వెంకయ్య, ఎండి. మెహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

మనం
మహబూబాబాద్

# ఎమ్మెల్యే రెడ్యానాయక్ కు అంగన్వాడీల వినతి...

## –ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్తా నని హామీ...

**దంతాలపల్లి, సెప్టెంబర్16 (మనం న్యూస్):** రాష్ట్రావ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ల సమ్మెలో భాగంగా డోర్నకల్ శాసన సభ్యులు డి యస్ రెడ్యానాయక్ ను తన సొంత నివాసము ఉగ్గంపెల్లి లో కలిసి అంగన్వాడీ సంఘము నాయకులు అన్ఫన్వాడీల న్యమైన సమస్యా లతో కూడిన వినతి పత్రం ఇచ్చారు,ఈ సందర్భంగా సంఘము జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ మాట్లాడుతూ డోర్నకల్ శాసన సభ్యులను కలవడానికి మరిపెడ ప్రాజెక్టు క్రింద ఉన్న,దంతాలపల్లి, నర్సింహులపేట,స్విన్నగుదురు అన్ని మండలాల అంగన్వాడీ ఉద్యోగులు వచ్చినట్లు తెలుపారు,రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ తో చర్చించి అంగన్వాడీలు ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించి మా డిమాండ్ లను పరిష్కరించుట కు శాసన సభ్యులు కృషి చెయ్యాలని కోరారు,మా సమ్మె 6వ రోజుకు చెరుకున్నదని అన్నారు,సమస్యల పరిష్కార నికి కృషి చెయ్యకుండా కొందరు అధికారులు అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగల గొడుతూ మా సమ్మెను నీరు కార్చాలని చూస్తున్నారని తెలియజేసారు,ప్రభుత్వం వెంటనే స్పందించి సంఘాల తో చర్చలు జరిపి మా న్యాయమైన డిమాండ్ లను



పరిష్కరించాలని వారు కోరారూ, శాసన సభ్యులు డి యస్ రెడ్యానాయక్ సానుకూలంగా స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి మీ సమస్యలను తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పినట్లు తెలియజేసారు ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా గౌరవ సలహాదారు గుగులోత్ సరోజ,మండలాల అధ్యక్షులు జ్యోతి, లక్ష్మీ,నర్సింహులపేట లలిత,శ్రావణి దంతాలపల్లి రమాదేవి,మంగమ్మ,చినగూడూరు జ్యోతి సులోచన ప్రాజక్ట్ కార్యదర్శ ఉమా,ద్వాలి సంధ్య మౌనిక,పంతం వెంకటలక్ష్మి, ఉపేంద్ర,కృప,వెంకటమ్మా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే బి ఆర్ యస్ ప్రభుత్వ లక్ష్యం..

## –రెడ్యానాయక్ గెలుపు ఖాయం

## –వేములపల్లి పార్టీ అధ్యక్షుడు గుమ్మడవెల్లి ఉప్పలయ్య



**దంతాలపల్లి, సెప్టెంవర్16(మనం న్యూస్):** దేశంలో ఏక్కడ లేని,ఎక్కడా ఇవ్వని సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం,ముఖ్యమంత్రి కె సి ఆర్ ఇస్తున్నారని, తెరాస వేములపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు గుమ్మడవెల్లి ఉప్పలయ్య అన్నారు శనివారం మనం న్యూస్ తో మాట్లాడుతూ డోర్నకల్ నియోజక వర్గంలో రెడ్యానాయక్ గెలుపు కాయం అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పతకాలు అందిస్తుందని అన్నారు, దళితులకు దళిత బంధు, గృహాలక్ష్మి పథకంలో ఇండ్లు మంజూరు,డబులు బెడ్రూం లు,వికలాంగులకు3 వేల నుండి 4 వేల కు పెన్షన్లు పెంచడం, అనేక మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించి,కాళేశ్వరం,ఇరవై నాలుగు గంటల విద్యుత్ ను రైతులకు అందిస్తూ,రైతు బంధు,రైతు బీమా,రుణమాఫీ లాంటి పథకాలు ప్రజలకు అందస్తూ దేశ చరిత్ర లొనే గొప్ప ముఖ్యమంత్రి కెసిఆర్ అని సగౌరవంగా తెలంగాణా ప్రజలు చెప్పుకోవాలని అన్నారు,రైతు కుటుంబం లో పుట్టి రైతన్నల సాధక బాధకాలు తెలిసి రైతు సంక్షేమమే ధ్యేయం గా ఆయన పనిచేస్తున్నారని అన్నారు,మరల ఈ ఎన్నికల్లో మల్లి వచ్చేది బి ఆర్ యస్ ప్రభుత్వమే ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఆయన ధీమా వ్యక్తం చేశారు,ఇన్ని మంచి పథకాలను ప్రజలకు అందిస్తున్నాౌదుకు ప్రజలు బి ఆర్ యస్ ను అధిక మెజారిటీ తో గెలిపించాలని అన్నారు



# ప్రతి గ్రామాన్ని బాలల స్నేహపూర్వక గ్రామాలుగా మార్చాలి

**కురవి, సెప్టెంబర్ 16 (మనం న్యూస్):** జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో కురవి ఎంపీడీవో కార్యాలయంలో మండల బాలల పరిరక్షణ కమిటీని సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ సిడిపిఓ ఎల్లమ్మ మాట్లాడుతూ బాలల పరిరక్షణ కమిటీలు గ్రామస్థాయిలో ఏర్పాటు చేసుకొని వాటి ద్వారా గ్రామాలలో అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయి, మండల స్థాయి కమిటీలలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు అందరూ ప్రణాళికబద్ధంగా అవగాహన కల్పించి, బాలల స్నేహపూర్వక గ్రామంగా మార్చాలని తెలియజేశారు. జిల్లాలో అత్యధికంగా బాల్యవివాహాలు, భ్రూణ హత్యలు, అక్రమ దత్తతలు, పిల్లల భిక్షాటన కురవి మండలంలో అధికంగా ఉన్నాయని, వాటిని నిర్మూలించుటలో గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు బాధ్యతగా భావించి,ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రతాప్ రెడ్డి, కురవి ప్రజాప్రతినిధులు రవి,నారాయణ రావ్,సూపర్వైజర్ రమణమ్మ, కౌన్సిలర్ రమేష్,చైల్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ కందునూరీ వెంకటేష్, ప్రభు, సాయి చంద్, ఉపేందర్,కైలాస్ సత్యర్ధి స్వచ్ఛంద సంస్థ మరియు యువజన సంఘాల ప్రతినిధులు మరియు ఆశావర్కర్లు, ఏ ఎన్ ఎమ్ లు,ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు హాజరయ్యారు.

# ప్రజాస్వామ్య హక్కుల కోసం ఉద్యమిద్దాం

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి



**కురవి, సెప్టెంబర్ 16 (మనం న్యూస్):** తెలంగాణ రైతాంగ సాయుధ వీరోచిత పోరాట స్పూర్తితో నేటి తెలంగాణలో ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాటాలు కొనసాగిద్దామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో కురవి మండల కేంద్రం లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 75 వ వార్షికోత్సవాల సందర్భంగా అమరవీరుల రూపానికి పూలమాల వేసి అరుణ పతాకాన్ని ఎగురవేశారు. సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి తెలంగాణ ప్రాంతాన్ని భారత్ లో విలీనం గావించడానికి తోడ్పడ్డది ముమ్మాటికీ నాటి సాయుధ పోరాటమేనని, చరిత్రను వక్రీకరించడానికి మతోన్మాద శక్తులు మతం రంగు పులిమి హిందూ ముస్లింల పోరాటంగా చిత్రీకరించడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఏ గ్రామాన్ని కదిలించిన నాటి దొరల దాష్టి కాలను, రజాకార్ల హింసను కథలుగా చెప్తారని ఆనాటి స్మృతులు మరవకముందే చరిత్రకు మసిపూసి మారేడు కాయలు చేసే బిజెపి మతోన్మాద శక్తులను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు పోగుల శ్రీనివాస్ గౌడ్ బుర్ర సమ్మయ్య కన్నె వెంకన్న దూది కట్ల సారయ్య బుడమ వెంకన్న బూర్గుల కృష్ణ పోలేపాక వెంకన్న కురాకుల వీరన్న గట్టయ్య ఏసు నక్క ఉమా అచ్చమ్మ తురక ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో తల్లీ కొడుకులకు గాయాలు

**మరిపెడ, సెప్టెంబరు 16(మనం న్యూస్):** కారు బైకు ఢీ కొని తల్లి కొడుకులకు తీవ్రగాయాలైన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మునిసిపల్ పరిధిలోని కాలిపోయినతండా సాయిబాబా గుడివద్ద జాతీయ రహదారి 569పై శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మరిపెడ మండలం లూనావత్ తండాకు



చెందిన లూనావత్ చిన్ని, లూనావత్ రఘు తల్లికొడుకులు పని నిమిత్తం బైకుపై మరిపెడ మండల కేంద్రానికి వచ్చారు. అనంతరం తిరుగు ప్రయాణంలో మునిసిపల్ పరిధిలోని కాలిపోయినతండా సాయిబాబా గుడివద్ద కారు బైకును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరి తలలకు బలమైన గాయాలైయ్యాయి. క్షతగాత్రులను 108లో మానుకోట ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఈఎంటీ పఠాన్, పైలెట్ ఉపేందర్ తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బాధితులకు పరామర్శ..ప్రమాద విషయం తెలుసుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హుటాహుటిన మానుకోట ఏరియా ఆస్పత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. ప్రమాద వివరాలను బంధువులను అడిగి తెలుసుకున్నారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను ఆరా తీసి, మెరుగైన వైద్యం అందించాల్సిందిగా సూచించారు. ఆయన వెంటు లూనావత్ తండా సర్పంచ్ వీరమల్లు, నాయకులు ఉన్నారు.

# 6వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె...

## –సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి..

**దంతాలపల్లి, సెప్టెంబర్16 (మనం న్యూస్) :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అంగన్వాడీ లు చేస్తున్న సమ్మె 6వ



రోజుకు చేరుకున్నది ఈ సందర్భంగా అధ్యక్షురాలు అనుమాండ్ల రమాదేవి మాట్లాడుతూ స్థానికి శాసన సభ్యులు డి యస్ రెడ్యానాయక్ కుడు వినతి పాత్రం అందించినట్లు తెలీయా జేశారు,రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్,శాసన సభ్యులు ఐక్యంగా అంగన్వాడీ ల సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలని అన్నారు,మా సమస్యలపై పోరాటం చేస్తుండగా ఒక వైపు ఆధికారుల వత్తిడి లోను చేస్తున్నారని అన్నారు,మేము లేని సమయంలో అంగన్వాడీ సెంటర్ ల తాళాలు పగల గొడుతూ మేము చేస్తున్న సమ్మను నీరు కార్చాలని చూడడం సమంజసం కాదని అన్నారు, ఇకనైనా ప్రభుత్వం అధికారులు స్పందించి మా సస్యాలను పరిష్కరించి ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలిని డిమాండ్ చేశారు

# అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలి

## వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ కాజా

**కురవి, సెప్టెంబర్ 16 (మనం న్యూస్):** కురవి మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా సమ్మె నిర్వహిస్తున్న అంగనవాడి టీచర్ల సమ్మెకు విక లాంగుల హక్కుల జాతీయ వేదిక పూర్తి సంఘీభావం తెలిపింది.



అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎన్పిఆర్డి కార్యదర్శి ఖాజా మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనిఅంగన్వాడీల శ్రమలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం గుర్తించే వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కర్నాటి మల్లికార్జున్, ముత్తినేని సీతారామయ్య, ములక్కా మహేష్, రచ్చ ఉప్పలయ్య, బుక్క వీరన్న, బత్తిని వెంకన్న, జంగాల మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు,

# బీజేపీకి దగ్గరయ్యేందుకే కమ్యూనిస్టులకు దూరం

**– ఇండియా కూటమి' సాకుతో పొత్తు .**
**ధర్మానికి కేసీఆర్ తూట్లు**
**–అఖండ భారత స్ఫూర్తికి బీజేపీ విఘాతం**
**– సనాతన ధర్మం అమలే దాని లక్ష్యం**
**–బీజేపీ నుంచి దేశ రక్షణే కమ్యూనిస్టుల ధ్యేయం**
**–సాయుధ పోరాట' చరిత్ర వక్రీకరణ**
**– వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట – వార్షికోత్సవ సభలో సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**








**ఖమ్మం, సెప్టెంబర్ 16(మనం బ్యూరో) :** రాష్ట్రంలో తన ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ ఇండియా కూటమిలో ఉందనే పేరుతో.. కమ్యూనిస్టులతో పొత్తు ధర్మానికి బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు తూట్లు పొడిచారని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. బీజేపీ ప్రమాదకరంగా పరిణమిస్తున్న దశలో కమ్యూనిస్టుల సహాయంతో మునుగోడు ఎన్నికల్లో గట్టెక్కిన కేసీఆర్ ఆ విషయాన్ని మరిచారన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కాంగ్రెస్ బలోపేతం అవుతున్న దృష్ట్యా బిజెపికి దగ్గరయ్యేందుకు కమ్యూనిస్టులకు దూరమయ్యారని తెలిపారు. ' అసెంబ్లీలో నిన్ను రక్షిస్తా... పార్లమెంట్లో నన్ను రక్షించు' అనే రీతిలో బీజేపీ, బీఆర్ఎస్ లు ఏమవుతున్నాయన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తో కలిసి తమ్మినేని హాజరై ప్రసంగించారు. మునుగోడు ఎన్నికల ఆసరాతో తెలంగాణలో రాజ్యాధికారం కోసం బిజెపి వ్యూహం పన్నిందని తెలిపారు. ఈ ప్రమాదాన్ని₹ గుర్తించే కమ్యూనిస్టులు కెసిఆర్ విజ్ఞప్తి మేరకు బీఆర్ఎస్ కు మద్దతు ఇచ్చారని తెలిపారు. భవిష్యత్తులోనూ ఈ పొత్తు ధర్మాన్ని కొనసాగించాలన్న కేసీఆర్ కాంగ్రెస్ ఉన్న ఇండియా కూటమిలో కమ్యూనిస్టులు ఉన్నారనే సాకుతో తమకు దూరమయ్యారని తెలిపారు. కమ్యూనిస్టులకు ఓట్లు, సీట్లు ప్రధానం కాదన్నారు. కేరళలో కాంగ్రెస్ తోనే కమ్యూనిస్టులు పోరాడుతున్న విషయాన్ని ప్రస్తావించారు.

**బీజేపీది అఖండ భారత స్ఫూర్తిని దెబ్బతీసే సిద్ధాంతం..**

అఖండ భారత పోరాట స్ఫూర్తిని దెబ్బతీసే సిద్ధాంతం బిజెపిదని పునరుద్ఘాటించారు. సనాతన ధర్మాన్ని వదలాలన్న ఉదయనిధి స్టాలిన్ పై బిజెపి సాగిస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించారు. సనాతన ధర్మం అంటే మనుధర్మం, కులధర్మం అన్నారు. భూమి సమస్య, సామాజిక అణచివేత, ప్రజాస్వామ్య హక్కుల హరింపుకు వ్యతిరేకంగా సాగిన పోరాటమే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమన్నారు. ఈ సభలో సీపీఐ (ఎం) సీనియర్ నాయకులు పి. సోమయ్య, ఎం. సుబ్బారావు, అఫ్రోజ్ సమీన, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వర్లు, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై. విక్రమ్, భూక్యా వీరభద్రం, చింతలచెర్వు కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.




## సర్వజ్ఞ పాఠశాలలో వినాయక చవితి వేడుకలు

**– మట్టి విగ్రహాలనే వాడదం**
**– కాలుష్యాన్ని నిర్మూలిద్దాం''**

**ఖమ్మం, సెప్టెంబర్ 16(మనం న్యూస్) :** స్థానిక వి.డి.ఓస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాలలో వినాయక చవితి వేడుకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ ఆర్.వి. నాగేంద్రకుమార్ మాట్లాడుతు వినాయక చవితి హిందువులకు అతి ముఖ్యమైన పండుగ అని పార్వతిపరమేశ్వరుల కుమారుడైన గణపతి పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటామని తెలియజేశారు. గణేశుడు జ్ఞానం, శ్రేయస్సు దేవుడని సనాతన ధర్మంలోని ప్రతి పని ప్రారంభంలో కూడా ఆయన్ను పూజిస్తారని వివరించారు. సాధరణంగా వినాయక చవితి ఆగష్టు లేదా సెప్టెంబర్ నెలలో జరుపుకుంటారని, ఈ పండుగ ఉత్సవాలు భాద్రపద మాసం శుక్ల చతుర్థినాడు ప్రారంభంమౌవుతాయని తెలిపారు. మట్టితో చేసిన విగ్రహాన్ని ప్రతిష్టించడం, కలశపూజ, పాలవెల్లి, గణపతి దేవుడికి ఇష్టమైన నైవేధ్యం, పూజలో పుస్తకం మరియు పెన్ను ఉంచడం ఆనవాయితాగా వస్తుందని, ఈ విధంగా ఎంతో భక్తి శ్రద్ధలతో, ఉత్సాహంతో గణపతి దేవున్ని ఆరాధించి బేసి సంఖ్యలో (1,3,5,9,11) రోజుల్లో నిమర్జనం చేస్తారని తెలియజేశారు.

కాలుష్యాన్ని నిర్మూలించడానికి మనవంతు భాధ్యతగా మట్టివిగ్రహాలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ ఆకృతలతో వినాయకుడి మట్టి విగ్రహాలను తయారుచేశారు. ప్రిన్సిపాల్ కె.మానస, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొని విజయవంతంచేశారు.

## రెజెనెన్స్ ఇన్ఫో పాఠశాలలో వినాయక చవితి పండుగ వేడుకలు



**ఖమ్మం, సెప్టెంబర్ 16(మనం న్యూస్) :** వినాయక చవితిని స్థానిక వి.డి.వోస్ కాలనీ లోని రెజొనెన్స్ స్కూల్ చిన్నారులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తమ చిన్ని చిన్ని చేతులతో వినాయక ప్రతిమలను తయారు చేసి ఆ విగ్రహాలతోనే పూజలు చేశారు. వినాయకుడికి యిష్టమైన కుడుములు, ఉండ్రాళ్ళు, పాయసం, పూలు, పండ్లు తెచ్చి వినాయకుణ్ణి అలంకరించి పూజలు జరిపించారు. ''రంగు విగ్రహాలు వద్దు. మట్టి విగ్రహాలనే పూజిద్దాం నీటి కాలుష్యాన్ని నివారించి పర్యావరణం కాపాడుదాం.'' అనే నినాదంతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పండుగ ప్రాముఖ్యతను పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్రకుమార్ వివరించారు. విద్యార్థులకు శుభాకాంక్షలు, ఆశీస్సులు తెలియజేశారు. పర్యావరణాన్ని కాపాడటం, నీటి కాలుష్యాన్ని తొలగించడం మన అందరి బాధ్యత అని మట్టి గణపతినే పూజించాలని, సాంప్రదాయాలు మరుగున పడిపోతున్న ఈ రోజుల్లో తమ పాఠశాల విద్యార్థులు ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమనీ, మన సంస్కృతి సాంప్రదాయాలు కాపాడటానికి విద్యార్థులకు ఇలాంటి వేడుకలు నిర్వహించడం ఎంతో ముఖ్యమని డైరెక్టర్లు నీలిమ, కె. శ్రీధర్‌రావ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రెజోనెన్స్‌లో వినాయకచవితి వేడుకలు

**పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా మట్టి గణపతులు, కరపత్రాల పంపిణి**
**ర్యాలీ నిర్వహించిన రెజొనెన్స్ స్కూల్ విద్యార్థులు**




**ఖమ్మం, సెప్టెంబర్ 16(మనం న్యూస్) :** స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో వినాయక చవితి పండుగ సందర్భంగా సకలాభీష్ట ప్రదాత అయిన వినాయకుని పుట్టిన రోజు వేడుక వినాయక చవితిని స్థానిక రెజోనెన్స్ స్కూల్ విద్యార్థులు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ కొరకు మట్టి గణపతి విగ్రహాలను చిన్నారులు తమ చిన్ని చిన్ని చేతులతో మట్టి వినాయక ప్రతిమలను తయారుచేసి, ఆ విగ్రహలతోనే పూజలు జరిపి అందరికీ ఉండ్రాళ్ళు, కుడుములు పంచారు. ఈ కార్యక్రమానికి స్కూల్ డైరెక్టర్స్ శ్రీ కొండా శ్రీధర్ రావు, శ్రీమతి కొండా కృష్ణవేణి, 13వ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి నీరజ హాజరై మట్టి గణపతులను, కరపత్రాలను పంపిణిచేసి విద్యార్థుల ర్యాలిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యం.ప్రసన్న రావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గోన్నారు.